PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

ఉదయం

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA Regd. H/VJ No. 49 విజయవాడ — శనివారం — 26-4-86 — సంపుటం : 73 — సంచిక : 24 — పుటలు : 8 — వెల : 70 పైసలు — +++

రాజీవ్ ఎన్నిక చెల్లదాడే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : అమేఠీ నుండి శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్నిక చెల్లదనుందని అల్లాహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును నేడు సుప్రీంకోర్టు ఆమోదించింది.

1984లో జరిగిన ఆ ఎన్నికను ఇద్దరు సవాలు చేయగా అల్లాహాబాద్ హైకోర్టు ఆ పిటిషన్‌ను త్రోసిపుచ్చింది.

శ్రీ చౌదరీ అజహర్ హుస్సేన్ శ్రీ భగవతీప్రసాద్ దీక్షిత్ లాడీవాలా అనే వారుచేసిన అపీలును న్యాయమూర్తి శ్రీ ఇ. ఎస్ వెంకటరామయ్య, న్యాయమూర్తి శ్రీ ఎం. పి భక్కర్ లతో కూడిన ధర్మాసనం త్రోసిపుచ్చింది.

అవినీతి పద్ధతుల ఆరోపణతో శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్నిక సవాలు చేయబడింది

సినిమా థియేటర్ కూలి 19 మందికి గాయాలు

తిరుచిరాపల్లి, ఏప్రిల్ 25 : నిన్న సాయంత్రం నిర్మాణంలోనున్న స్థానిక సినిమా థియేటర్ భవనం కూలి, సుమారు 19 మంది కార్మికులు గాయపడ్డారు.

ఈ సంఘటనలో ఎవ్వరునూ చనిపోలేదని ఇక్కడికి అందిన సమాచారం వల్ల తెలిసింది.

యీ సంఘటన జరిగిన స్థలానికి వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలవారు వెళ్ళి పడిపోయిన భవనంలో వున్న వారికి సహాయ పడ్డారు.

యీ సినిమా థియేటర్‌ను పట్టణం మధ్యగల గాంధీ మార్కెట్ వద్ద ఉంది



ఒక కార్మికవాడలో పొలోగ్రాపర్‌ను నిలవేసిన యీ దృశ్యం రకరకాల "వ్యాఖ్య"లకి ప్రేరణయిస్తూంది- నచ్చితే నింకడగావున్న నీరు పరిసరాలకి అద్దంపట్టి కమనీయదృశ్యమై అలరిస్తుంది అనుకోవచ్చు లేదా యిలా "విల్వ" నీడుంటే దోమలు "కాలనీలు" పెట్టుకుంటాయి అని వ్యాఖ్యానించ వచ్చును-

శ్రీలంకలో 12 మంది తమిళ తీవ్రవాదుల మృతి

కొలంబో, ఏప్రిల్ 25. శ్రీలంకలోని తూర్పు ట్రింకోమలీ జిల్లాలోని తీవ్రవాదుల స్థావరాలపై భద్రతా దళాలు దాడి జరిపి 12 మంది తమిళ తీవ్రవాదులను చంపివేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ నేడు తెలియజేసింది.

నిలవేలి సమీపంలోని తిరుగుబాటుదారుల శిబిరం నుండి పెద్దమొత్తంలో ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కూడా మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు

భద్రతా దళాల దాడులు కొనసాగుతూనే వున్నాయని, వివరాలు వెంటనే అందలేదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు

అంపర జిల్లాలోని తిరుగుబాటుదారుల శిబిరంపై నిన్న భద్రతాదళాలు దాడిచేసి 51 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలియ జేశారు.

సిక్కు తీవ్రవాదులపై ప. జర్మనీ చికాకు

బాన్, ఏప్రిల్ 25 : తీవ్రవాద సిక్కులు తమదేశంలో ప్రవేశించకుండా పశ్చిమజర్మనీ ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుందని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డా॥ హెల్మట్‌కోహల్ హామీ ఇచ్చారు

డా॥ కోహల్ ఆదివారం భారతదేశం రామన్నారు తీవ్రవాదులను పంపివేసే విషయంలో ఉభయదేశాల నిపుణులు ఒక ఒప్పందాన్ని గురించి చర్చించే అవకాశం ఉందని ఆయన సూచించారు.

నిన్న ఆయన భారతీయ విలేఖరులతో మాట్లాడుతూ - మేము భారత సమైక్యత కోరుకున్నాం. అన్ని రకాల వేర్పాటులకు మేము వ్యతిరేకం. పశ్చిమ జర్మనీలో ఉన్న సిక్కు తీవ్రవాదులకు సంబంధించినంతవరకు మేము ఇప్పటికే గట్టి చర్యలు తీసుకున్నాం అన్నారు.

ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా తీవ్రవాద ఉద్యమకారులు మా స్వాతంత్ర్య సూత్రాలను ఉల్లంఘించిన సందర్భాలలో మేము సహజంగా శోక్యం చేసుకుంటాం అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ ఉగ్రవాదం అనేది అరుదైన కాలపు ప్లేగు వ్యాధి అని, తమ దేశం అన్నిరకాల ఉగ్రవాదానికి వ్యతిరేకమని ఆయన అన్నారు.

పశ్చిమ జర్మనీలో ప్లూటోనియం పావ్యులేషన్ అనబడే సిక్కు జనాభా 10 వేలు ఉంటుందని విశ్వసనీయవర్గాలు అన్నాయి

10వ తరగతి లెక్కలు-2, ఫిజిక్సు ప్రశ్నాపత్రాల వెల్లడి

విజయవాడ, ఏప్రిల్ 25 : ప్రస్తుతం జరుగుతున్న 10 వ తరగతి పరీక్షల్లో గురువారం జరిగిన లెక్కలు రెండవ పేపరు, శుక్రవారం జరిగిన ఫిజికల్ సైన్సు ప్రశ్నాపత్రాలు ముందుగానే వెల్లడయినట్లు తెలియవచ్చింది

అంతకుముందు జరిగిన పరీక్షలకు సంబంధించికూడా అటువంటి వదంతులు వచ్చినా అవిపట్టి వదంతులుమాత్రమేనని కొన్ని ప్రశ్నలుమాత్రం ముందుగా వెల్లడయిన ప్రశ్నపత్రాలతో సరిపోయాయని తెలియ వచ్చింది.

అయితే పైన పేర్కొన్న రెండు పరీక్షలకు సంబంధించినవి మాత్రం విద్యార్థులతోసహా వెల్లడియ్యాయని చెబుతున్నారు.

ఈ వెల్లడయినట్లు చెప్పబడుతున్న ప్రశ్నపత్రాలు తగినంత వ్యవధిలేకుండా బయటకు వచ్చాయి. బహు కొద్దిమంది విద్యార్థులు మాత్రమే వాటిని సంపాదించుకొన గలిగారని తెలియవచ్చింది.

టీచర్లసమైతో అవలే నెంబరింగుపాటు పరీక్షలు అవస్యమైనాయని ఆందోళన చెందుతూ వస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇప్పుడు ప్రశ్నాపత్రాలు వెల్లడయ్యాయన్న వదంతులతో ముఖ్యంగా దూరాదేశులుకొన్న విద్యార్థులు మళ్ళీ పరీక్షలు పెడతారేమోనని విద్యార్థుల్లో ఆందోళన బయలుదేరింది.

బహుకొద్ది మంది మాత్రమే వాటిని అందుకున్నారని, అందువల్లతిరిగి పరీక్షలు జరపలసినంతటి అగత్యం ఏర్పడక పోవచ్చునని కొందరు అధ్యాపకులు వాదిస్తున్నారు

నేచురల్ సైన్సు, సోషలు రెండు పరీక్షలు ఇక జరగాల్సి వున్నాయి.

సంగమే పయిఖ్యమంత్రుల సభకు కేంద్రం యత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : తెలుగు గంగ ప్రాజెక్టుపై వివాదాన్ని అంత మొందించేందుకు అయా సంబంధిత ముఖ్యమంత్రులను, సమావేశపరచటానికి, కేంద్రం ఆసక్తి కల్గివుందని నేడు రాజ్య సభలో జలవనరుల మంత్రి శ్రీ వి. శంకరానంద్ హామీఇచ్చారు.

రాష్ట్రాలు పరస్పరం ప్రకటించిన క్లెయిముల గురించి కర్ణాటక, మహారాష్ట్రలు లేవనెత్తిన విభిన్న అభిప్రాయాలపై చర్చలు సాగుతున్నవని, ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, మంత్రి తెలియచేశారు.

ప్రాజెక్టును పూర్తిచేయటంలో ఆలస్యంవలన మద్రాసు నగరవాసులకు ఎదురవుతున్న తీవ్రమైన నీటిసమస్యను గూర్చి శ్రీయుతులు మాధవరావుఖాదవ్, ఎమ్. కళ్యాణసుందరం, ఎమ్. ఎన్. గురుపాదస్వామి, బి. సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే భూమికనాడు ప్రభుత్వం రు. 30 కోట్లు వ్యయం చేసివున్నది.

రాజ్యాంగ పరిధికి లోబడి నదీజలాల వివాదాల పరిష్కారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : జలవనరుల యాజమాన్యం కేంద్ర సంబంధిత విషయంగా చేయడానికి రాజ్యాంగాన్ని సవరించే ప్రతిపాదన ఏదీలేదని జల వనరుల శాఖ మంత్రి శ్రీ బి. శంకరానంద్ నేడు పేర్కొన్నారు. అంతర్ రాష్ట్ర జల వివాదాల నన్నింటిని రాజ్యాంగం పరిధికి లోబడే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి వివరించారు.

మూడు రోజులుగా తమ శాఖ పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానం చెపుతూ పెద్ద అంతర్ రాష్ట్ర నదుల యాజమాన్య విషయంలో రాజ్యాంగం క్రింద కేంద్రప్రభుత్వం నిర్వహించవలసిన బృహత్తరమయిన పాత్రగలదని అన్నారు.

జాతీయ జల విధానం త్వరలో రూపుతాలుస్తున్నదని, దానిని త్వరలోనే పార్లమెంటు ముందు ఉంచుతారని మంత్రి శ్రీ శంకరానంద్ చెప్పారు.

నిహంగ్ మృతదేహం

అమృతసర్, ఏప్రిల్ 25 : ఇక్కడకు 55 కి.మీ దూరంలోని గుడుద్వారా గోయందవ్వార్ సాహిబ్‌వద్ద కాల్చంత్ సింగ్ అనే నిహంగ్ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు.

అతని మృతికి కారణాలు పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

బర్త కోప్పడినందుకు యువతి ఆత్మహత్య

విజయవాడ, ఏప్రిల్ 25 : పదిమంది ముందు భర్త కోప్పడినందుకు బాధపడి ఒక యువతి ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఉదంతం తెలియవచ్చింది

ఇక్కడ సింగ్‌నగర్‌లో ఒక వ్యక్తి చిన్న హోటల్ నడుపుతున్నాడు. దట్టీలో ఉప్పు ఎక్కువయిందని కొందరు భాగాదారులు చేసిన పిర్యాదుపై దట్టీ తయారు చేసిన భార్య కె. రూపీ లక్ష్మీదాయి (18)ని ఆ వ్యక్తి బారందరి ముందు కోప్పడ్డాడట. ఆమె ఇంటికిపోయి ఉరిపోసుకొని ప్రాణాలు వదిలినట్లు పోలీసు వర్గాలు తెలియజేసాయి

ఆమె శవాన్ని పరీక్షార్థం పంపించి 5వ టౌను పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

రాష్ట్రపతి షిల్లాంగ్ రాక

షిల్లాంగ్, ఏప్రిల్ 25: మేఘాలయలో మూడురోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి జ్ఞానిజైల్‌సింగ్ తమ కుమార్తె రాక్టర్ నుదీందర్ కౌర్‌తో కలసి నేడు ఇక్కడకు వచ్చారు.

రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద గవర్నర్ శ్రీ కిష్ణనారాయణ్‌సింగ్, ముఖ్యమంత్రి కెప్టెన్ దబ్ల్యు. జి. సంగ్మా, ఆయన మంత్రివర్గ సహచరులు స్వాగతం చెప్పారు.

తలెడోస్కోప్

తెలుగు ఉక్కు, విశాఖగంగ అని తడబడ్డానంటే, ఎండ చాలా ఎక్కువగా వుందన్న మాట !

సహాయం కోసం గుజరాత్ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : గుజరాత్ రాష్ట్రంలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితిని తట్టుకోవడానికి మరింత సహాయంకోసం గుజరాత్ ప్రభుత్వం కేంద్రానికి అనుబంధ వినతిపత్రం పంపింది.

రాజ్యసభలో ఈ సమాచారాన్ని విదిత పూర్వకంగా వ్యవసాయ సహాయమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా తెలియజేశారు.

అనావృష్టి సహాయ కార్యక్రమాల క్రింద గోధుమ, పశుగ్రాసం కావాలని కోరడం జరుగలేదన్నారు

ఏలేరు నిర్వాసితులకు పునరావాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25 : విశాఖ ఉక్కు కర్మాగారానికి నీటి సరఫరాకై ఉద్దేశించిన ఏలేరు ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించి లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన ప్రకటనపట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె ఇ కృష్ణమూర్తి నేటి మధ్యాహ్నం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నిర్వాసితులకు మన రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు పునరావాసం కల్పించలేదని ప్రధానమంత్రి చేసిన ప్రకటన తొందరపాటు చర్యతో కూడుకుని ఉన్నదన్నారు.

ఏలేరు ప్రాజెక్టు నీరు విలువ అవటానికి యింకా మూడు సంవత్సరాలు పడుతుందని యిప్పటి పరకయితే ఆ ప్రాంత ప్రజలు అక్కడే నివశిస్తున్నారు, కనుక మూడు సంవత్సరాల వరకు ఎలాంటి భయ మక్కర లేదని మంత్రి పేర్కొన్నారు.

మూడు సంవత్సరాల తరువాత అక్కడి 10121 కుటుంబాలకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు 1957 మంది షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు 1164 మంది ఇతరులు 7000 మంది వున్నారని ఆయన పేర్కొంటూ కుటుంబానికి 5 సెంటు చొప్పున పరిహారాన్ని ఇవ్వటానికి కూడా నిర్ణయించామని చెప్పారు.

ప్రాజెక్టునకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన నివేదిక 1980 ఏప్రిల్ లోనే కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ముంపునకు గురయే అటవీ ప్రాంతం విషయంలో 1984 జులైలో వాతావరణ పరిసరాల ప్రభావం గూర్చి 1985లో జనవరిన తిరిగి నివేదికను పంపామని నిర్వాసితులయేవారికి దశలవారీగా పునరావాస సౌకర్యం కల్పించే విషయాన్ని ఆ నివేదికలోనే పేర్కొన్నామని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

నాసిక్‌లో ప్రశాంతంగా రామ రథ యాత్ర

నాసిక్, ఏప్రిల్ 25 : అయోధ్యలో రామ జన్మభూమి విముక్తి సందర్భంగా ఈయాత్రా కేంద్రంలో లక్ష మందితో నిన్న శాంతి యుతంగా రామ రథయాత్ర జరిగింది.

'తీవ్రవాదులను వేరుచేయండి': ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 . పంజాబులో "కరడు గట్టిన" తీవ్రవాదులను వేరు చేసి వారి పట్ల దృఢంగా వ్యవహరించడం జరగగలదనే ఆశాభావాన్ని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ వ్యక్తం చేశారు.

ఇక్కడి సైనిక ప్రధాన కార్యాలయంలో ప్రధాన నిబ్బంది అధికార్లు, సైనిక కమాండర్ల వైస్రాయ్ సమావేశంలో శ్రీ రాజీవ్ గాంధీ ప్రసంగిస్తూ పంజాబ్‌లో ఉగ్రవాదం పెరగడను అంతమొందించుటకు అన్ని వర్గాలూ ఇస్తున్న మద్దతుగురించి హర్షం ప్రకటించారు.

విద్యాపై అ, సం. రా. సైనికవర్గ, అంతర్జాతీయ ప్రవర్తనా సూత్రాలన్నింటికీ విరుద్ధంగా జరిగిన పని అనీ, అమృతా వర్గ వలన "మనం ప్రపంచ వ్యవస్థకీ, జరాన. వంటి ఏర్పాట్లకూ భారం అయిపోయినాము" అనీ శ్రీ రాజీవ్ పేర్కొన్నారు.

"ఇతర ఉపాయాలను ముందు అనుసరించిచూడకుండా అమాంతం "సైనికా" మార్గ పరిష్కారాలకు దిగటం సరైన పని కాదు", అన్నారు. అమెరికా సైనిక చర్య సమస్యల పరిష్కారానికి సంప్రదాయ పద్ధతులను ఉపేక్షించి అలక్ష్యం చేసే ధోరణికి వెళ్లడిస్తున్నది అని శ్రీ గాంధీ పేర్కొన్నారు.

"అంతర్జాతీయ ప్రమాణాలు లేనివిధంలో అస్త్రశస్త్రాలు తప్పవు" అన్నారు. కొన్ని అగ్రరాజ్యాలు తోడ్పాటునిచ్చే వైఖరి చూపించకపోవటం వలన అరుదేశాలు అణ్వస్త్ర నిరాయుధీకరణ సాధనకు చొరవనా చేసిన ప్రయత్నానికి విఘాతం ఏర్పడింది అని, శ్రీ రాజీవ్ విచారం వ్యక్తం చేశారు.

మన సైనికుల సాంకేతిక విజ్ఞాన అభ్యుదయం సాధించిన పోరాటపటిమగా, కొత్తదనం సంతరించుకునేట్లు చేయడం అవసరం అనీ అత్యంత సమర్థులైన యువకులు రక్షణ సర్వీసులకు ఆకర్షితులు

న్యూఢిల్లీలో గురువారంనాడు సైన్యాధికారుల అడురోజుల సమావేశాన్ని ప్రారంభించడానికి వచ్చిన ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీకి సైనికదళం ప్రధానాధికారి జనరల్ కె, సుందర్‌జీ స్వాగతం చెప్పారు.

వీటోపై నామ్ విచారం

న్యూయార్క్, ఏప్రిల్ 25 : లిబియా సంక్షోభంపై అలీనోద్యమ తీర్మానంమీద గత సోమవారం త్రిముఖ వీటో వల్ల భద్రతా మండలి స్థంభించిపోయినందుకు నామ్ (అలీనోద్యమం) విచారం చెందుతుందని భారత విదేశాంగ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ నిన్న మండలిలో అన్నారు.

మండలి బాధ్యత ఇంతటితో తీరదని, మధ్యధరా మధ్య ప్రాంతంలో శాంతి నెలకొనేందుకు అవసరమైన రక్షణ ఏర్పాటు తీసుకొనవలసి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

తిరిగి ఘర్షణ పెరిగే ప్రమాదం ఉందని, ఈ క్షణంలో సంయమనం అత్యంతావశ్యకమని ఆయన అన్నారు.

మండలి అధ్యక్షుడు శ్రీ కె మేలేరియాకు అలీనోద్యమ బృందం చేసిన విజ్ఞప్తిపై మండలి లిబియా సంక్షోభాన్ని గురించి చర్చించేందుకు సమావేశమయింది.

అధ్యక్షపదవి ఎన్నికపై పార్టీసహచరులకు చంద్రశేఖర్ విజ్ఞప్తి

బెంగుళూరు, ఏప్రిల్ 25 : ఒక ఏకభిప్రాయానికివచ్చి, ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం చేయవలసిందిగా జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పార్టీ అధ్యక్షపదవికి పోటీపడుతున్న కొందరు పార్టీసహచరులకు నేడు విజ్ఞప్తి చేశారు.

వీడియోలో నామ్ విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : రంగనాథ మిశ్రా కమిషన్ పనిచేయవలసిన గడువు ఈ వేళలో ముగియనుండగా, మరొక నాల్గునెలలు పొడిగించటం అయింది.

వెంకటగిరితాలూకాకు తెలుగుగంగనీరు

వెంకటగిరి, ఏప్రిల్ 25 : నెల్లూరు జిల్లా వెంకటగిరి సమితిలో చేరిన అల్లూడుపాడు గ్రామంలో గ్రామీణ భూపతి లేని పేదల ఉపాధి భద్రతా పథకము క్రింద 40,000 రూపాయల ఖర్చుతో నిర్మించబడిన "ప్రాథమిక పాఠశాల భవనానికి యీ నెల 23 తేదీ రెవిన్యూ శాఖామంత్రి శ్రీ యన్, శ్రీనివాసులురెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

నాటి సభకు సమితి అధ్యక్షులు శ్రీ అల్లం ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ వి. సాయికృష్ణ యాచేంద్ర విద్య యొక్క ప్రాముఖ్యతను గూర్చి ముచ్చటిస్తూ, పరిశ్రమలలో ప్రగతి సాధించాలన్నా విద్య కావాలని, అజ్ఞానాన్ని పారద్రోలుటం దనియు విద్య సాంకేతిక, సాంస్కృతిక వికాసానికి తోడ్పడుతుందని బాల బాలికలలో క్రమశిక్షణ పెంపొందించి వారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా రూపొందించగలదని చెప్పారు.

తరువాత రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, లభికీలకమైన విద్యారంగానికి ఆర్థిక ప్రాధాన్యం యిచ్చి మౌలికమైన మార్పులు ప్రవేశపెట్టి ఎక్కువ నిధులు కేటాయించి విజ్ఞాన కాంతులను రాష్ట్రమంతటా విస్తరింప చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతిగ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయబడు తుందని చెప్పారు ప్రజా సంక్షేమానికి రాష్ట్ర సర్వతోముఖ ప్రగతి అంకిత భావంతో నిర్విరామ కృషి ప్రారంభింపబడి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందనియు ఎన్నోపథకాలు రూపొందించిందనియు వ్యవసాయ కార్మికులకు సింధన్లు, నిత్యావసరాలకు పెన్షనులు, 2 రూపాయలకిలో బియ్యం, ముఖ్యంగా తెలుగుగంగ పథకం లాంటి సాహసోపేతమైన పథకములు అమలు చేయుచున్నదని తెలుగుగంగ పథకం వలన వెంకటగిరి పూర్వపు తాలూకా ప్రాంతంలో 25,000 ఎకరాలకు నీటి సౌకర్యము కలుగునని పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో ఎనుకు రావూరు శాసనసభ్యులను పరి కొంతమంది రాజకీయ నాయకులకు విభేదాలున్నవని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు (ఆంధ్రపత్రిక) నిజం కాదనియు తెలుగుదేశం పార్టీలో ఏలాటి విభేదాలు లేవని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు మండలాధ్యక్షులు సమితి అధ్యక్షులు, కలసికట్టుగా పనిచేసి సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయుచున్నారని ఉద్ఘాటించారు. సమీప వెంకటగిరి సమీపంలో చేనిరెడ్డిపల్లి పంచాయతీలో చేరిన రాజిపేటలో 40,000 రూపాయల ఖర్చు లో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాల భవనానికి రెవిన్యూ మంత్రి శ్రీనివాసులురెడ్డి ప్రారంభోత్సవం కావించారు

జిల్లా పరిషత్ చైర్మెన్ శ్రీ ఎల్లారెడ్డి శ్రీనివాసులురెడ్డి యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. (ని)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 · దేశంలో ఇనుప ఖనిజం నిల్వలు 17,678 మిలియన్ టన్నుల మేరకు వున్నట్లు అంచనా వేయబడిందని రాజ్యసభకు నేడు తెలుపబడింది.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 25 :

విజయవాడ	98.6
గుంటూరు	100.0

కాంగ్రెస్‌ను కుదిపిన త్రిపాఠి లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 అధికార కాంగ్రెస్ (ఐ) సంస్థాగతంగానూ ఆంధ్రదేశంలో ప్రభుత్వంగానూ పని చేసే తీరుపట్ల చెలరేగుతున్న తీవ్ర అసంతృప్తి బాహాటంగా కార్యాచరణ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీకి వ్రాసిన లేఖలో వ్యక్తం చేశారు.

పార్టీ, ప్రభుత్వం పనిచేసే తీరు ఇదే విధంగా కొనసాగితే అది సంస్థనూ, ప్రభుత్వాన్ని సర్వనాశనం చేయగలదని, పాలా పోరాటాలు నిర్వహించిన 82 సంవత్సరాల వయోవృద్ధుడు శ్రీ త్రిపాఠి హెచ్చరించారు.

కార్యాచరణ అధ్యక్షుడిగా తాను రాజీనామా చేసానన్న వార్తను పాయింట్రం పత్రికల వారితో ఖండిస్తూ, ఒక వృద్ధ కాంగ్రెస్‌వాదిగా, స్వాతంత్ర్య యోధునిగా పార్టీ పని చేసే తీరు చూస్తే చాలా బాధ కలుగుతోంది. ప్రధానమంత్రిని హెచ్చరించాల్సినబాధ్యత నాకు కలదు నా భావనలు ఆయనకు తెలియజేయాలిఅని శ్రీ త్రిపాఠి అన్నారు.

ప్రశ్నల పరంపరకు సమాధానమిస్తూ తాను శ్రీ గాంధీకి వ్రాసిన లేఖ వ్యక్తిగతమైనది. గుప్తమైనది దానిలో విషయాలు వెల్లడించరాదు. అలాచేస్తే క్రమశిక్షణా రాహిత్యం క్రిందకు వస్తుందని శ్రీ త్రిపాఠి అన్నారు.

పార్టీలో జరుగుతున్న వివిధ అక్రమ చర్యలు, దొంగ సభ్యత్వాలను గురించి పార్టీవి. దేశాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఆయనకు లేఖ వ్రాసానని అన్నారు.

ప్రముఖ పార్టీ వ్యక్తుల సమావేశాల అనంతరం ఆ లేఖ వ్రాసారన్న వార్తను ఖండిస్తూ కొందరు పార్టీ సహచరులు తనని కలిసిన వార్త యదార్థమే. కాని మంగళవారం లేఖ వ్రాసిన దరిమిలానే వారు కలిసారని శ్రీ త్రిపాఠి చెప్పారు.

పదేపదే ప్రశ్నించినా లేఖలో విషయాలు ఆయన బయటకు పొక్కనీయ లేదు. పార్టీకి ప్రమాదం ఏర్పడిందని నాకు కనబడుతోంది. అక్రమనిర్వహణ వల్ల పార్టీ నశించే ప్రమాదం గలదు. పార్టీ విధ్వంసాలు కూడా నశిస్తాయి. కాంగ్రెస్ జీవిస్తేనే దేశంకూడా జీవిస్తుందని ఆయన వ్యథతో అన్నారు

ఉపాధ్యక్షుడు శ్రీ అర్జున్ సింగ్ పనిపట్ల సంతృప్తిచెందారా అన్నప్రశ్నకు సమాధానంగా శ్రీ త్రిపాఠి చిరునవ్వు నవ్వారు.

శ్రీ గాంధీనుండి సమాధానం రాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు

రెండురోజులక్రితం వ్రాసిన ఈ లేఖపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, శ్రీ త్రిపాఠితో టెలిఫోన్‌లో మాట్లాడారు.

పార్టీ బలపడాలనీ, పార్టీకి, దేశానికి శ్రీ గాంధీమాత్రమే నాయకత్వంవహించ సమర్థులనీ శ్రీ త్రిపాఠి శ్రీ గాంధీకి చెప్పారని కొన్ని వర్గాలు తెలిపాయి.

పర్యటనానంతరం ప్రధాని ఢిల్లీకి తిరిగి వచ్చిన దరిమిలా శ్రీ త్రిపాఠి ఆయనను కలుసుకోలేదని కూడా ఆ వర్గాలు తెలిపాయి.

హోంశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా సాయంత్రం కలిసి ఈ విషయంపై సంభాషించారు అధికారంలో లేని సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీకి మద్దతుగా నిలిచిన వర్గం ఇప్పటి నాయకులు తమని చూస్తున్న తీరుపట్ల అసంతృప్తి చెందారని, వారే ఈ లేఖను వెనుకనుండి వ్రాయించారని భావిస్తున్నారని ఆ లేఖలోని విషయాలలో ముఖ్యంగా మాజీ ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ, మాజీ కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావుల తొలగింపు ప్రస్తావించబడిందని తెలిసింది వీరికి మాజీ బిహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథరావుమిశ్రా మద్దతు కలదని తెలుస్తోంది

గత చరిత్ర పరిశుద్ధంగా లేని వ్యక్తుల వల్ల తప్పుడ్రోవ పట్టవద్దనీ శ్రీ రావు శ్రీ త్రిపాఠికి సలహా యిచ్చినట్లు తెలుస్తోంది.

శ్రీ పి. వి. నరసింహారావుతో సంభాషణ. శ్రీ రాజీవ్‌తో టెలిఫోన్లో సంభాషణల దరిమిలా ఈ లేఖ వల్ల ఏర్పడిన సందిగ్ధం కొంచెం వద్దుమణిగినట్లు కన్పడుతోంది.

ప్రాంతీయ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇంటర్వ్యూలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25 : హైదరాబాద్‌లోని రీజనల్ రిక్రూట్‌మెంట్ బోర్డు గతంలో నిర్వహించిన వ్రాత పరీక్షల్లో అర్హులైన నక్షత్రకు ఉద్యోగాల అభ్యర్థులకు 4 కేంద్రాలలో మే నెలలో ఇంటర్వ్యూలు జరుగుతాయి

వచ్చే నెల 12వ తేదీన హైదరాబాదు, 14న విశాఖపట్నం, 16 న విజయవాడ, 19న తిరుపతిలలో ఇంటర్వ్యూలు జరుగుతాయని దక్షిణ ప్రాంత బ్యాంకింగ్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు కార్యదర్శి శ్రీ బి ప్రసన్నారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభ్యర్థులకు మే నెల 7వ తేదీనాటికి ఇంటర్వ్యూ లేఖలు అందకపోతే వారి ప్రాంతాల రీజనల్ ఆఫీసు ఆంధ్రా బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా ఆయన అభ్యర్థులకు సలహా ఇచ్చారు.

శోభరాజ్‌ని థాయ్‌కి అప్పగించేదిలేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : శోభరాజ్‌ని థాయ్‌లాండ్‌కి అప్పగించే ఉత్తరువు దేనిని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఇవ్వలేదని నిన్న రాజ్యసభకు తెలియజేయబడింది.

థాయ్ ప్రభుత్వం శోభరాజ్‌ని అప్పగించాలన్న విజ్ఞప్తిపై దర్యాప్తు వివరాలను ప్రభుత్వానికి అందజేశానని మేజిస్ట్రేట్ అన్నాడు,

విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ కె. ఆర్. నారాయణన్ శ్రీ ఎన్ ఎస్ జామెలకి లిఖిత సమాధానమిస్తూ శోభరాజ్‌పై చాలా కేసులు థాయ్‌లో విచారణలో ఉన్నవని తెలిపారు.

సెక్షన్ 31 (డి) ప్రకారం నేరారోపణలు కల ఏ నిర్వాసితుని శిక్షాకాలం పూర్తి అయిన దరిమిలా లేక మరో విధంగా విడుదల కానంతవరకు విదేశానికి అప్పగించవలసింది లేదు, అందుచే విదేశానికి అప్పగించే పని తలపెట్టలేదని శ్రీ నారాయణన్ అన్నారు.

థాయ్‌లాండ్‌కి అప్పగింతపై శోభరాజ్ ఢిల్లీ హైకోర్టునుండి స్టే ఉత్తరువు తెచ్చుకున్నాడు శోభరాజ్ అప్పీలును ఢిల్లీ హైకోర్టు 12 రోజులకు 85 న కొట్టివేసింది

మరో ప్రశ్నకు లిఖిత సమాధానంగా తిహార్ జైలులో శోభరాజ్‌కి జైలు నిబంధనల ప్రకారం అన్ని వసతులు ఇచ్చామని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ రామ నివాస్‌మిర్డా అన్నాడు

శోభరాజ్ పరారీపై దర్యాప్తు పూర్తయి ఢిల్లీ పరిసాలన వకీలవలో ఉందని ఆయన అన్నాడు.

డియోరి జైలుకి వెళ్ళేవారిని పరిశీలిస్తున్నాడు. వాహనాల రాకపోకలపై నిఘా ఉంది. సాయుధ కావలా పెంచాడు. పూర్తికాలం జైలు ఐ, జి.ని నియమించాడు సమాచారం వెంటనే అందచేయటానికి శక్తివంతమైన వాకీటాకీ ఏర్పాట్లు చేశాడు. విద్యుత్ అంతరాయం కలిగినా వనికి నష్టం రాకుండా జనరేటర్ ఏర్పరిచాడు.

ప్రేలాన్స్ జర్నలిస్టు దింగ్ పెట్టబడిన ముందస్తు బెయిలు దరఖాస్తుమీద నిన్న ఇక్కడి సెషన్స్ జడ్జి శ్రీ పి. వేణాడు. ఈయన ఇలక్ట్రిసిటీ పీక్లీ విలేఖరి.

శోభరాజ్ పరారీకి కొన్ని రోజులు ముందుగా తిహార్ జైలుకి వెళ్ళిన దాని గురించి ఆయనకి తెలియదని దింగ్ న్యాయవాది శ్రీ జగజీత్‌సింగ్ పేర్కొన్నారు. దాల్దర్లకి మార్పుటానికి రు.12 లక్షలు తీసుకుని వెళ్తున్న హార్ సింగ్ దింగ్ ఉన్నాడని సెషన్స్ జడ్జి శ్రీ పి. కపూర్ ఉత్తరువులో పేర్కొన్నాడు అతనిని అరెస్టు చేస్తారనడానికి తగిన సాక్ష్యాన్ని చూపలేదు కనుక ముందస్తు బెయిలు అనవసరమని జడ్జి భావించాడు

శోభరాజ్ వ్రాసిన అమోదితనవలను చూపలేదని శ్రీ కాంత్ చెప్పాడు.

లండన్‌లో బాంబ్ ప్రేలుడు

లండన్, ఏప్రిల్ 25 . లండన్ మధ్యలో తీవ్రవాదులు ప్రయోగించిన శక్తివంతమైన బాంబు ప్రేలి ప్రధాన బ్రిటన్, అమెరికా విమాన సంస్థల కార్యాలయాలుగల 6 అంతస్థుల భవనం బాగా దెబ్బతిన్నది. లిబియాపై అమెరికా సైనిక చర్యతో తీవ్రవాదుల చర్యలు కూడా పెరుగుతున్నాయన్న భయం ఏర్పడింది. దీనికి పాత్యం లేకపోయినా ఈ సంఘటనమధ్యలో అలాంటి బాంబులు వేసి తిరిగి లిబియాపై దండెత్తడానికి అమెరికా, ఇస్రాయెల్ విమానదళాలు సిద్ధపడుతున్నాయని లిబియా ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే ఈ ప్రేలుడు సంభవించింది. దీనిలో ఎవరూ గాయపడలేదు. ఈ ప్రేలుడు అక్స్‌ఫర్డ్ వీధిలో ఉదయం 5 గంటలకు సంభవించింది.

రు. 3 వేలకోట్ల పెట్రో కెమికల్ పరిశ్రమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 25 : కృష్ణా గోదావరి బేసిన్‌లో లభ్యమవుతున్న సహజ వాయువు ఆధారంగా 3 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పెట్రోలు కెమికల్ పరిశ్రమల సముదాయాన్ని నెలకొల్పాలని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ సంకల్పిస్తున్నది.

ఇదులో మొదటి దశగా 1100 కోట్ల రూపాయల వ్యయంతో నాఫ్తా క్రాకర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏ. ఎల్. సంజీవరెడ్డి నిన్న విలేఖరులకు చెప్పారు. విశాఖపట్నంలో ఎల్. పి. పి. ఎల్. కెమికల్స్ విస్తరణా కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపాడు.

1960 లో ఏర్పాటయిన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిసంస్థ ఈనెల26వ తేదీన రజతోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా సంస్థ సాధించిన విజయాల గురించి ఆయన విలేఖరులకు తెలిపారు. సంస్థ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆర్రోజున నగరానికి ప్రత్యేకంగా వస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ ఇప్పటి వరకు 653 పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించగా వాటిలో 420 పరిశ్రమలు వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటయ్యాయని ఆయన వివరించాడు మొత్తం 2608 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టగా అందులో 1773 కోట్ల రూపాయలు ఈ ప్రాంతంలో పెట్టుబడి పెట్టారని చెప్పాడు. సంయుక్తరంగంలో 131 పరిశ్రమలను ప్రోత్సహించగల్గు ఇంత సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటుకావడం దేశంలోనే మొదటిసారి అని చెప్పాడు.

జి. వి. బి. ఐ. రిసైనాన్స్ పథకం కింద దేశం ఖజానాలో 1976-80లో 15 కోట్ల 51 లక్షల రూపాయలు, 1981-85 లో 121 కోట్ల 57 లక్షల రూపాయల మంజూరుచేసి సంస్థ గణనీయమైన ప్రగతిని సాధించినట్లు తెలిపాడు.

రాష్ట్రంలో పారిశ్రామికీకరణ గత 25 ఏళ్ళలో చురుకుగా జరగడానికి సంస్థ విశేషమయిన కృషి చేసిందని కేంద్ర ఆర్థిక సహాయ సంస్థలయిన ఐ.డి.బి.ఐ నుంచి 337కోట్ల 40లక్షల రూపాయలు ఐ.ఎస్.బి ఐ. నుంచి 155 కోట్ల 90 లక్షలు సహాయంగా సంస్థ తీసుకున్నదని ఆయన చెప్పాడు.

రాష్ట్ర ఎలక్ట్రానిక్ పరిశ్రమల అభివృద్ధి సంస్థతో కలసి రాష్ట్రమంతా ఎలక్ట్రానిక్ పరిశ్రమల సమూదాయాలను, టెలికమ్యూనికేషన్, వైద్య పరికరాల తయారీ పరిశ్రమలను సంస్థ నెలకొల్పుతున్నదని చెప్పారు. మూతపడిన డి. బి. ఆర్. సర్‌సిల్క్ మిల్లులను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని మంగళగిరి పైర్ల కర్మాగారం నిర్మాణం ప్రారంభించడానికి రెండు నెలల్లో సన్నాహాలు ప్రారంభించగలవని ఆశిస్తున్నామని చెప్పాడు.

100 కోట్ల రూపాయల పెట్టుబడితో పోలిమిక్టర్ సిమెంటు యూనిట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంస్థకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ దొరికిందని సోప్స్ మోటార్‌కోసం వెతుకుతున్నామని శ్రీ సంజీవరెడ్డి తెలిపాడు.

ప్రవాసభారతీయులను పెద్ద ఎత్తున ఆకర్షించి రాష్ట్రంలో కోట్లారూపాయల పెట్టుబడితో పరిశ్రమల స్థాపనకు ప్రయత్నాలు జరుగుతున్నాయని 17 కోట్ల 88 లక్షల పెట్టుబడితో ఇప్పటికే 13 పరిశ్రమలను నెలకొల్పారని చెప్పాడు. హైదరాబాదులో అంతర్జాతీయ వైద్య సంస్థాన్ని నైస్సు అండ్ టెక్నాలజీ పార్క్ ఏర్పాటుకు ప్రవాస భారతీయులు ప్రయత్నాలు చేస్తున్నారని వారిలో ఎక్కువమంది ఆంధ్రులేనని ఆయన అన్నారు.

విటుల ఘర్షణ: ఒకనిహత్య

మంగళగిరి, ఏప్రిల్ 25 : ఇక్కడికి సమీపంలో నున్న పేరూనగరం పి. తమ్ము. డి. వద్దుపాపు వెనుక వున్న కాలువలో ఈ నెల 14 వ తేదీన గుర్తుతెలియని యువకుని శవం కనిపించగా కొందరు వ్యక్తులు తాడేపల్లి పోలీస్ స్టేషనులో ఫిర్యాదుచేశారు. వెంటనే పోలీసులు రంగప్రవేశంచేసి కేసు దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ నెల 7 వ తేదీ నుండి పులిహోరి దాస్ దాసు అనే ఉద్యోగి కనబడుటలేదని వారి తల్లి దండ్రులు వెతుకుచుండగా ఇక్కడ గుర్తుతెలియని శవం సంగతి తెలిసి వారి తల్లిదండ్రులు వచ్చి చూసి హతుని ప్యాంటును, చేతి గడియారాన్ని బట్టి హతుడు దాస్ దాసుగా గుర్తించారు.

దాస్‌దాసు వివాహితుడు అతను రైల్వే ఉద్యోగి, విజయవాడ రైల్వే క్వార్టర్సులో ఉంటున్నాడు. ప్రక్క క్వార్టర్‌లో నున్న వరళ కుమారి అను నామెతో హతునికి గత 2 సం॥ నుండి అక్రమ సంబంధం ఉన్నదనీ, వరళ కుమారి వివాహితురాలనీ, అవిడని భర్త వదిలివేసినాడని తెలిసినది. వరళ కుమారికి 6 నెలల క్రితం ఉండవల్లి వాస్తవ్యుడు తాడేపోయిన శంకర్ (పోంగాడు) అనుసతనితో అక్రమ సంబంధం కలిగిఉన్నదనీ ఈ నెల 7 వ తేదీ హతుడు వరళ కుమారితో కృష్ణా బ్యారేజ్‌పై షికారుకు రాగా, శంకర్ ఎదురువడి ఎక్కడకు వెడుతున్నారని అడగ్గా హతుడు షికారుకు వచ్చినట్లు చెప్పాడు, శంకర్ తాను కూడా షికారుకు వస్తానని చెప్పి వర్క్‌షాపు వైపు ముగ్గురు వెళ్ళారు. శంకర్ హతునితో మద్యపానం చేస్తూ కొట్లాట దిగారు, అప్పుడు శంకర్ దాస్‌దాసును కత్తితో పీపుపై పొడిచి కాల్వలోకి నెట్టేసి వరళ కుమారితో ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని బెదిరించి విజయవాడ వెళ్ళాడు. నిన్న శంకర్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (క)

తిరుగుముఖం పట్టిన ఎంట్రెన్స్ విద్యార్థులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 25 : గత మంగళవారంనాడు పట్టణంలోని రెండు ప్రముఖ ఎంట్రెన్స్ శిక్షణా కేంద్రాలపై జరిగిన దాడుల దృష్ట్యా మెడికల్ ఇంజనీరింగ్ ఎంటరెన్స్ పరీక్షల శిక్షణకై రాష్ట్రం నలుమూలల నుండి గుంటూరుకు వచ్చిన పలువురు విద్యార్థులు మధ్యలోనే తమ శిక్షణను ముగించుకొని తిరుగుముఖం పట్టినట్లు తెలుస్తున్నది.

పోలీసు, రెవిన్యూ శాఖల సహకారంతో విద్యాశాఖ జరిపిన దాడుల వలన సీనియర్ అధ్యాపకులు భయకంపితులు కావడంతో, వారిక తరగతులకు రాకపోవచ్చని అనుభవం లేని వారి కోచింగ్ కొరకై వేచిఉండడం వలన సమయం వృధాకాగలదని కొందరు విద్యార్థులు ఇటువంటి విద్యాయాలకు వస్తున్నట్లు తెలిసింది.

అవిధంగా కోచింగ్‌ను ముగించుకొని వెడుతున్న విద్యార్థులకు రు. 200 వీజాను శిక్షణాసంస్థలు తిరిగి ఇస్తున్నట్లు కొందరు విద్యార్థులు తెలిపారు.

కాగా విజయవాడలోవలె గుంటూరులో ఇళ్ళవద్ద ట్యూషన్లుచెప్పే అధ్యాపకులెవ్వరిపై దాడిచేయకుండా కేవలం పేరుపొందిన రెండు ట్యూటోరియల్ కళాశాలలపై దాడిచేయడం పట్ల పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తంచేస్తున్నారు.

పెర్వారంటలు లేకుండా తమ సంస్థలపై అకస్మాత్తుగా దాడిచేసి, భయకంపిత వాతావరణం సృష్టించడాన్ని రాష్ట్ర హైకోర్టులో సవాల్ చేయాలని దాడులకు గురయిన రెండు ట్యూటోరియల్ కళాశాలల అధినేతలు న్యాయ నిపుణులను సంప్రదిస్తున్నారు.

రు. 45 కోట్లతో అల్విన్ గడియారాల కాంప్లెక్స్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25 : హైదరాబాద్ అల్విన్ సంస్థ రు. 45 కోట్ల వ్యయంతో నెలకొల్పుతున్న వాచీల తయారీ భవన సముదాయానికి కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎన్. టి. తివారీ శనివారం ప్రారంభోత్సవం చేస్తారు.

మెదక్ జిల్లా పటాన్ చెరువులో ఈ కర్మాగారాన్ని జపాన్‌వారిగ నిర్మిస్తున్నారు. అత్యంత అధునాతనమైన అనెంట్రీ యూనిట్‌గత ఉగాదినాడు ప్రారంభించబడింది.

శనివారం జరిగే ప్రారంభోత్సవ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు అధ్యక్షత వహిస్తారు.

వాచీలకు అవసరమైన కదిలే పరికరాల తయారీ మొదటిదశ ఈ నెల నుండి ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. దీని నిర్మాణానికి రు. 20 కోట్లు వ్యయం అయింది.

జపాన్‌కు చెందిన ప్రముఖసంస్థ సీకో సహకార సహకారాలతో నెలకొల్పిన ఈ సంస్థ గత నాలుగేళ్ళలో వాచీల ఉత్పత్తి అమ్మకాలు ఒక లక్ష నుండి ఏడు లక్షలకు పెరిగాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఈ సంఖ్య పది లక్షలకు చేరుకోగలదని ఆశించబడుతోంది. హైదరాబాద్ పత్రికా ప్రతినిధుల బృందానికి ఈ కర్మాగారాన్ని సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీ టి. నరసింహారావు గురువారం చూపించారు.

ఈ సంస్థ పూర్తి అయితే 1500 మందికి ఉపాధిలభిస్తుంది. సుమారు 14 లక్షల మెకానికల్ క్వార్జ్‌టెంపలాక్ట్రానిక్ వాచీలను ఉత్పత్తిచేస్తుంది,

సనత్‌నగర్‌లో ఇప్పుడే ఈ సంస్థ వివిధరకాల వాచీ కేసులను తయారు చేస్తోంది.

ఎ. సి. బి. వలలో అటవీశాఖ రాష్ట్ర ప్రధానాధికారి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25 : అటవీ శాఖ చీఫ్ కన్సర్వేటర్ అధికారికి మించిన అస్తులను సంపాదించినట్లు అవినీతి నిరోధకశాఖ (ఎ.సి.బి.) జరిపిన దాడులలో వెల్లడైంది.

ఆయనకు రు. 2.5 లక్షల రొక్కం నగదు పాకెట్లు, ఒక కారు, రెండు స్థావరాలు వున్నాయి. ఆయనకు హైదరాబాద్‌లో ఒక ఇల్లు, పైతాగోర్‌లో మరొక ఇల్లు వున్నాయి. అవినీతి నిరోధక శాఖ వారు రెండుచోట్ల ఒకేసారి దాడులు జరిపారు

భారత యుద్ధవిమానం పతనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : భారత విమానదళానికి చెందిన యుద్ధవిమానం నైరుతి రంగంలో ఒకచోట కూలిపోయింది ఈ సంఘటనలో విమాన పోరుడు, స్క్వాడ్రన్ లీడర్ కె. ఎస్. రిందాన్ మరణించారని రక్షణశాఖ ప్రకటించింది, ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతోంది

లారీ ఢీకొన్న దుర్ఘటనలో ముగ్గురు వ్యక్తులు వెంటనే మృతి చెందారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-అటవీశాఖ

మండలఅటవీశాఖాధికారివారి కార్యాలయము, గుంటూరు.

స్వల్ప వ్యవధి అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా గుంటూరు మండల అటవీశాఖలోని సత్తెనపల్లి రేంజిలోని బీడీఅకులలీజు5-5-86తేదీన 2-00 గంటలకు గుంటూరు మండల అటవీశాఖాధికారిచే గాని లేక వారిచే నియమింపబడిన మరియొక ఉద్యోగిచే గాని గుంటూరు మండల అటవీశాఖాధికారి వారి ఆఫీసు ఆవరణలో విక్రయింపబడును. ఇతరవివరములకు గుంటూరు మండల అటవీశాఖాధికారిచేగాని లేక ఆయా అటవీపీమాధికార్లను (రేంజి ఆఫీసర్లను) పోస్టుద్వారా గాని లేక స్వయముగా గాని సంప్రదించి పొందవచ్చును.

(సం) మండల అటవీశాఖాధికారి,

గుంటూరు.

DIPR No. 1397/Advt-I/C2/86.

భూ సేకరణ ప్రకటన

కలెక్టరు కార్యాలయం [సాంఘిక సంక్షేమము] కాకినాడ.

రిఫ్ ఎల్ 5/370/86 తేది 15-4-86

1923 వ సంవత్సరపు 38 చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీచేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పుగోదావరిజిల్లా, కాజులూరు మండలము, అంద్రంగి గ్రామములో యున్న క్రింది పెర్కొన్న దాఖలా భూమి పేదవారికి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగ నిమిత్తము అవసరమగునని తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీచేయడమైనది. తూర్పుగోదావరి జిల్లా కలక్టరుగారు ఇందు మూలముగా కాకినాడ రెవిన్యూ డివిజనలు అఫీసరువారిని. వారి నిబ్బందిని, వారి పనివారిని చట్టములోని సెక్షన్ 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారము ఇచ్చుచున్నారు.

షెడ్యూలు

జిల్లా: తూర్పుగోదావరి మండలము : కాజులూరు గ్రామము: అంద్రంగి

సర్వే నెం.	భూమియొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు
			ఎ సెం
48/1ది.	జి పల్లం	శ్రీమతి విద్దలశెట్టి సుబ్బమ్మ	1-76
48/1సి.	"	-డిటో-	0-64
48/1డి.	"	-డిటో-	0-64
49/1	"	1. యిళ్ల కృష్ణమూర్తి 2. వాసంశెట్టి పెదసూర్యనారాయణ 3 యిళ్ల విశ్వనాథం 4 యిళ్ల వీరాంజనేయులు	0-06
49/2	జి పల్లం	వంపన శ్రీరాములు	0-01
		మొత్తం	2-62

(సం.) × × ×

కలెక్టరు,

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ.

నల్లధనం పైదాడులకు తె.దే.ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 . నల్లధనాన్ని వెలికి తీసేందుకు వ్యాపార సంస్థలపై ఆదాయం పన్ను దాడులను ఆరంభించినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వి. పి. సింగ్‌కు నిన్న లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ పి. మాధవరెడ్డి ప్రశంసలు పలికారు

ఆర్థిక బిల్లుపై చర్చను జరంభిస్తూ శ్రీ మాధవరెడ్డి ఈ దాడులను మంత్రి అభినందించారు అన్నారు.

అయినప్పటికీ వివిధ విషయాలకు సంబంధించి ప్రాముఖ్యం ఇవ్వకుండానే బడ్జెట్ తయారుచేయబడిందని, ఈ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలు చాలా జటిలంగా వున్నాయని శ్రీ రెడ్డి షేర్కొన్నారు.

బడ్జెట్ సమర్పించినఅనంతరం ఆర్థిక మంత్రి కొంత మంది ముఖ్యులైనవారి ఒత్తిడి వలన దానిలో చాలా మార్పులు చేశారని ఆయన అన్నారు

చిన్నతరహా పరిశ్రమల రంగానికి బడ్జెట్‌లో అంతగా ప్రాముఖ్యత యిచ్చినట్లు కనబడలేదని, దానిలో అమ్మకం పన్నును విధించటం, ఒత్తిడి మూలంగా 20 రోజుల్లో దాన్ని ఉపసంహరించుకోవటం జరిగిందని శ్రీ రెడ్డి తెలిపాడు

ఈ అమ్మకం పన్ను విధించటం మూలంగా ఈ 20 రోజుల కాలంలోను చిన్నతరహా యూనిట్లకు 500 కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి నష్టం సంభవించిందని, రోజూ అనేకమంది చిన్నతరహా వ్యాపారులు ఢిల్లీకి వచ్చి ఆర్థిక మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తులు కూడా చేసుకున్నారని, ఒక సమయంలో వారు దేశవ్యాప్త సమ్మెకు హెచ్చరిక కూడా చేశారని శ్రీ రెడ్డి వివరించారు

తొలుత ఎం. ఎల్. పార్టీకి చెందిన శ్రీ జి. ఎం, బసల్ వల్లా పాయింట్ ఆఫ్ ఆర్డరును లేవనెత్తుతూ ఎక్స్టెన్ రాయితీలు హర్షించదగినవేనని, కాని బడ్జెట్ సమర్పించిన తర్వాత ఈ రాయితీలను చాలా పెద్దవి తునకలు, తునకలుగా ఆర్థికమంత్రి ప్రకటించటాన్ని కూడా గమనించవలసివున్నదని అన్నారు.

ఇది పార్లమెంటరీ సాంప్రదాయానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రోసీడ్ అవ్వలేదు.

తర్వాత చర్చలో పాల్గొన్న శ్రీ రెడ్డి శ్రీ బసల్ వల్లా వాదాన్ని అంగీకరించలేదు.

సత్వరం వేతన సంఘం నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 25 : వేతన సంఘం నివేదికను సత్వరం ప్రకటించాలని ఇక్కడ జరిగిన అఖిల భారత రైల్వే సిబ్బంది కాన్ఫెడరేషన్ డివిజనల్ సమావేశం కోరింది

డివిజనల్ కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీ ఎస్ మాధవరావు, కార్యదర్శిగా శ్రీ వి. కామరాజు, కోశాధికారిగా శ్రీ ఆర్. శ్రీరాములు ఎన్నికయ్యారు

కేంద్ర సంఘాల నాయకులు సర్వశ్రీ ఎం. ఎల్. బెర్జీ, ఎం. పి. వర్మ, ఎన్. కె. దత్, ఎం. వి. నుబ్బయ్య, సి దేశింగరాజు ప్రభృతులు ప్రసంగించారు

విద్యుత్ రైలు ఇంజన్ల పరియాడికల్ ఓవర్ హాలింగ్ షెడ్ విజయవాడలో ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది

ఖాళీలను భర్తీ చేయాలని, స్టీమ్ విభాగం సహా ఆయా విభాగాల్లో మిగులు తేలిన సిబ్బందిని విద్యుత్ విభాగానికి మార్చాలని, చాలాకాలంగ ఉన్న కాంట్రాక్టర్ లేబర్‌ను రైల్వే ప్రాజెక్టువిభాగంలో నియమించాలని సమావేశం కోరింది

ప్రమాదాలకు హానికలిగించే కాంట్రాక్ట్ విధానాంతు స్వస్తిచెప్పాలని సూచించింది.

ఎస్.ఆర్ 56 (జి) క్రింద జరిగిన రిక్రైర్‌మెంట్లను రద్దుపరచి, వారిని తిరిగి పనుల్లోకి తీసుకోవాలని, విజయవాడ నీటికి దూరంగా ఉన్న విద్యుత్ లోకోషెడ్ కార్మికులకు తగినంత గృహవసతి కల్పించాలని, లోకోరన్నింగ్ సిబ్బందికి 10 గంటల పని నిబంధన ఖచ్చితంగా అమలుపరచాలని సమావేశం కోరింది.

బొల్లి నివారణమార్గం సుగమం!

రాజమండ్రి, ఏప్రిల్ 25 : బొల్లి వ్యాధిని నివారించటంలో స్థానిక ప్రభుత్వానుపత్రికి చెందిన చర్మవ్యాధుల నిపుణుడు, సివిల్ అసిస్టెంట్

భూసేకరణ ప్రకటన

తేది 11—3—86

1923వ సంవత్సరపు 38వ నెంబరు అక్టద్వారా మరియు 1976వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా మరియు 1984 సంవత్సరపు 68వ నెంబరు చట్టముద్వారా సవరణ చేయబడిన 1894 వ సంవత్సరపు (నెం. 1) భూసేకరణ చట్టము సెక్షను 4(1) క్రింద జారీచేయబడిన ప్రకటన.

కృష్ణాజిల్లా. ఉంగుటూరు మండలము. నందమూరు గ్రామములోని ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగ నిమిత్తము అనగా 33/11 కె. వి. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషను నిర్మాణమునకు అవసరమగునని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు భావించినందున 1923వ సంవత్సరపు 38వ నెంబరు భూసేకరణ చట్టము మరియు 1984 వ సంవత్సరపు 68వ నెంబరు చట్టముద్వారా మరియు 1976వసంవత్సరపు (22వ నెం) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా మార్పుచేయబడిన 1894వ సం.పు (నెం 1) భూసేకరణ చట్టము 4(1) సెక్షనును అనుసరించి యిందుకు సంబంధించిన యావన్మందికి తెలియగలందులకు ప్రకటించడమైనది. మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు మాకిచ్చిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారిని, వారి సిబ్బంది, పని మనుషులను 4 (2) సెక్షను క్రింద అధికారములను ఉపయోగించుకొనుటకు యిందుమూలముగా అధికారము యిచ్చియున్నారు పై చట్టములోని సెక్షను 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు మాకిచ్చిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారిని 5(ఎ) సెక్షను క్రింద కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకునియమించియున్నారు

షెడ్యూలు

జిల్లా : కృష్ణా మండలము : ఉంగుటూరు గ్రామము : నందమూరు

భూమి యొక్క సర్వే నెంబరు / సబ్ డివిజన్ నెంబరు	సర్వే నెంబరు / సబ్ డివిజన్ నెంబరు	పట్టాదారు / అనుభవదారు పేరు	విస్తీర్ణం ఎకరాలు	వ్యాఖ్యలు
1	2	3	4	5
నేరేనంజ	121/2	పట్టాదారు మరియు అనుభవదారు అనగాని సుబ్బారావు	0-27	సాగు భూమి
"	121/4ని	పట్టాదారు మరియు అనుభవదారు అనగాని సుబ్బారావు	0-10	"
"	121/4బి	పట్టాదారు అనగాని వీరయ్య అనుభవదారు అనగాని రత్నకుమారి	0-17	"
నేరేపుంజ	121/3ని	పట్టాదారు అనగాని వీరయ్య అనుభవదారు అనగాని రత్నకుమారి	0-46	"

(సం.) ఆర్. పి. జె. రాజారావు,
గవర్నమెంటు ఉపకార్యదర్శి

Rashtriya Chemicals & Fertilisers Ltd
(A Govt of India Undertaking)
A P Regional Office
5-10-173 Fateh Maidan Road Hyderabad - 500 004

ప్రకటన

ఆర్.సి ఎఫ్.నకు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తుదిగువపెర్కొన్న ప్రాంతాలలో సుమారు ఆరునెలల కాలంపాటు కవర్డు గోదాను స్థలం కావలసివున్నది.

విజయవాడ, గుంటూరు, హైదరాబాదు, తాడేపల్లి గూడెం, నిడదవోలు, తణుకు, నంద్యాల, కడప, మిర్యాలగూడ, బమ్మం, కరీంనగర్, రాజమండ్రి, విజయనగరం, అదిలాబాదు, పామర్రు కోట

తమ గోదాన్లను ఇచ్చుటకు ఆసక్తిగల వ్యక్తులు తమ కొటేషన్లను సీలువేసిన కవరులో ఈ దిగువ చిరునామాలోని మా కార్యాలయంనకు 1986 మే 5వ తేదీ సా 4 గంటలకు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. 1986 జనవరి రెండవ పక్షంలో క్రితం ప్రచురితమై వున్న మా ప్రకటనను పురస్కరించుకొని ఇదివరకే కోట్ చేసివున్న రెండవ దారులు మరల ఇప్పుడు కోట్ చేయవలసిన అవసరం లేదు

రాష్ట్రీయ కెమికల్స్ & ఫర్టిలైజర్సు లిమిటెడ్
5-10-173, ఫతే మైదాన్ రోడ్,
హైదరాబాదు-500004 (ఆం.ప్ర)

కొటేషను ఈ క్రింది వివరాలు గల్గివుండి దానితోపాటు గోదానుయొక్క అమోదిత ప్లాను మరియు ఫొటోగ్రాఫ్ జతపరచి పంపాలి.

1. నెలకొనివున్న ప్రాంతం, వివరమైన చిరునామాతో అనగా H.No., ప్రదేశము వగైరా,
2. దగ్గర్లోని రైల్‌హెడ్ మరియు ఇది గోదానువున్న ప్రాంతానికి ఎంత దూరంలో వున్నది.
3. గోదాను కెపాసిటీ :
   ఎ) స్టోర్ ఏరియా చ. అడుగులలో
   బి) కెపాసిటీ మె. టన్నులలో
   సి) కట్టడపు స్వభావం అనగా ఇటుక/గ్రానైటు రాయి సిమెంటు లేదా సుస్పష్టమైన రూపంలో మరియు పైకప్పు స్వభావం.
   డి) ఫిజికల్ డైమెన్షన్స్ అనగా పొడవు, వెడల్పు మరియు ఎత్తు.
4. నెలకు మె. టన్ను ఒకటికి గోదాను అద్దె
5. రైల్‌హెడ్‌వద్ద హ్యాండ్లింగ్&గోదానుపాయింట్‌కురవాణాకుఅగురేటు
6. గోదాను పాయింట్ వద్ద అన్ లోడింగ్ మరియు గోదాను లోపల పేర్చుటకు అగురేటు
7. గోదాను పాయింట్‌వద్ద ట్రక్కులలో లోడింగ్ చేయుటకు అగురేటు
8. గోదాను లోపల స్టాండర్డయిజేషన్ బాగ్స్‌లు, మెషిన్ స్టిచింగ్‌లో మె.టన్ను ఒకటికి రేటు
9. ఏదేని ఇతర సమాచారము

గోదాన్లలోపల వుంచిన స్టాకులకు ఆర్ సి ఎఫ్ ఇన్సూరెన్సు చేపట్టవుంది. కాంట్రాక్టులోపాలు ప్రస్తుతపు అవాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటును మరియు హైదరాబాదునందు వెల్లడించబడినట్లు ఆర్ సి ఎఫ్ లిమిటెడ్ పేర్న డ్రాచేయబడిన రు 10,000 లకు డిపాజిట్ రశీదును పొంది జతపర్చి పంపాలి.

వాచ్&వార్డ్, గోదానుపేరున ఏర్పాటు చేయడం, విద్యుచ్ఛక్తి, నీరు, ఏర్పాటుచేయడం,రిక్రూట్మెంటును నిర్వహించడం మరియు కాలక్రమేణారిటర్న్సు దాఖలుపర్చడం పూర్తిగా గోదాను అద్దెదారుడు చూడవలసిందే బాధ్యత.

విజయవుడు పొందిన రెండవ దారుడు ఒప్పందం ప్రాప్తి ఇస్తుందని వుంటుంది మరియు సెక్యూరిటీగా తాము ఆమోదించిన ప్రతి ఒక పెద్ద మొత్తపు డబ్బుల స్థలంనకు ఒక లక్షరూపాయల రేటుప్రకారం పెరుగుదల జాతీయం చేయబడిన ఒక బ్యాంకునుండి బ్యాంకు గ్యారంటీ పొందవలసి వస్తుంది.

స్టోరేజి నిమిత్తం ఆమోదించబడినదాన్ని కాంట్రాక్టు కాలంలో కన్‌సైన్‌మెంట్‌నకు నష్టం వాటిల్లిన, అరుగుదల ఏర్పడిన ఈ విషయంలో పుట్టినప్పుడ్యో ఎట్టి బాధ్యతను ఆర్ సి ఎఫ్ అంగీకరించదు.

ఏ కారణము తెలుపకుండగానే టెండరు లేదా అన్ని అప్లికేషన్లు అంగీకరించు లేదా తిరస్కరించు అధికారం ఆర్ సి ఎఫ్ కలదు.

RCF—dedicated to the growth of India's agriculture and industry.

सफलता सफलता

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఇటీవల హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కలిశారు.

గిద్దలూరులో దారుణహత్య

గిద్దలూరు, ఏప్రిల్ 25 : గిద్దలూరు చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఈ నెల 23వ తేది రాత్రి దారుణ హత్య జరిగినది. ప్రముఖ సారా కాంట్రాక్టర్ కె సుబ్బారెడ్డిని నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు నేల కత్తులతో దారుణంగా చంపటంతో పట్టణప్రజలు భయభ్రాంతులై పోయారు. సుబ్బారెడ్డి తన డ్రైవరు సుంకాణంచర్ల (వంద్రావైన్స్) నుండగా రాత్రి 10-30 గంటల సమయంలో నలుగురు వ్యక్తులువచ్చి తమకు బజ్జీలు బీర్ సీసాలు ఇవ్వాల్సిందిగా కోరగా వారికి బీర్ సీసాలు ఇవ్వగా నాలు వెనుకవైపు దారినుండి బయటకు పోవటంతో షాపును తాళము వేయవలసిందిగా చెప్పి షాపు ఆవరణములో నిలుచి ఉండగావెనుక వైపునుండి దుండగులువచ్చి వారివద్ద నున్న వేటకత్తులతో తలపైకొట్టగా మెదడు బయటకురావటంతో క్రిందపడి పోవటంతో మరోనలుగురు కత్తిపోట్లు పొడవటంతో అయన అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన చూచిన దుకాణంలోని పిల్లలు సారాయి గోదాను వద్దకు పరుగెత్తిపోగా రెండు నాటు బాంబులు వేయటంతో వారు ప్రాణరక్షణకు ప్రక్కదు పరుగెత్తడం జరగడంతో దుండగులు నరవరోడ్డులో పెట్టుకొని వున్న జీప్‌లో పారిపోయినట్లు చూచిన వాడు చెప్పుచున్నాడు. ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ గిద్దలూరు పట్టణంలో జరగక పోవటంతో ప్రజలు జరిగిన దారుణాన్ని చూచి భయ భ్రాంతులవుతున్నారు. గిద్దలూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ డి. డి. దేవదాసం, సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ బి. యల్. నారాయణ కేసునమోదు చేశారు. గిద్దలూరు ప్రభుత్వవైద్యశాలలో శవపరీక్షచేయించి సుబ్బారెడ్డి శవాన్ని వారి బంధువులకు ఇచ్చారు. పాతకక్షలు అన్న ఆరోపణపై కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. (వి)

పాక్ ముష్కరులపై బి. ఎస్. ఎఫ్. చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : భారత్, పాక్ సరిహద్దులో కదలిన మూడునెల్లో భద్రతాదళాలు 44మంది పాక్ ముష్కరులను గూఢచారులను,కాల్పులుజరిపి హతమార్చారని, 1333 మంది అక్రమంగా ప్రవేశించే పాక్ ముష్కరులను, గూఢచారులుగా అనుమానితులయిన 13 మందిని, అరెస్టు చేశారని, అంతరంగిక భద్రతా వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూ నేడు రాజ్యసభలో తెలియ చేశారు.

వారి దగ్గరి నుంచి 7పిస్తోళ్ళు, ఒక తుపాకి, మూడువైర్లెస్సు, 13 తూటాలు, 144 రవుండ్‌ల మందుగుండు సామగ్రి, 32 బాంబులు, కొంత సమాచారం తెలిపే ఒక నోటు పుస్తకం స్వాధీనం చేసుకోబడినదని, సయ్యద్ అహమద్ హాషిమీకి మంత్రి, లిఖిత సమాధానంలో, తెలియచేశారు

పాక్ నుంచి భారత్‌లోకి, భారత్ నుంచి పాక్‌లోకి అక్రమంగా దాటి వెడుతూ వుంటే, సరిహద్దు భద్రతాదళం వారు 1985 అక్టోబరు 1- 1986 మార్చి 31 మధ్య నిర్బంధంలోకి తీసుకున్న వారి సంఖ్య 8547అని, మరొక సమాధానంలో మంత్రి చెప్పారు. అక్రమ కార్యకలాపాలలో 401 మంది ప్రమేయం కల్గి సాగిస్తున్నారని అనుమానించబడుతున్నారని, వారి వద్ద నుంచి అనేక పిస్తోళ్ళు, తుపాకులు, రైఫిల్స్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకోబడిందని అయన తెలిపారు.

మండలి పేరుకు దెబ్బ

ఇరాన్-సిరియాలకు రీగన్ హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్25: ఉగ్రవాదులకు, ఇరాన్‌గానీ, సిరియాగానీ కారకులాలు, దాయకులు అయినట్లు తిరుగులేకుండా ఋజువయితే ఆ రెండిటిలో ఏది ఆ విధంగా ఋజువయిందో ఆ దేశంపై తాము సైనిక చర్యను తీసుకోవచ్చు. ప్రెసిడెంట్ రీగన్ హెచ్చరించారు.

కాని దౌత్యరీత్యా ఒత్తిడి, ఆర్థిక పరమైన ఆంక్షలు విఫలం అయితే చివరి ఉపాయంగా మాత్రమే సైనిక చర్యకు పూనుకోవడం అవుతుందని, అమెరికా సం. రా. ఉన్నత అధికారి ఒకరు చెప్పారు.

తాను ఫలానా అని మాత్రం ఆయన బయటపెట్టవద్దని అన్నారు.

బుధవారంనాడు విలేఖర్లకు అధ్యక్షుడు ఇతర విషయాలను గురించి చెప్పకపోయినా, లోగడ పత్రికా విలేఖర్ల గోష్ఠులలో వాటిని నిర్వహించి వున్నదని ఆ అధికారి చెప్పారు.

టెహరాన్‌పై గానీ డమాస్కస్‌పైగానీ బాంబులతో దాడి జరుపుతుందా అని విలేఖర్లు అడగ్గా, కావలసిన సాక్ష్యం లభిస్తే తప్పక చేస్తారనీ, చేసి తీరాలి, ఉగ్రవాదం పట్ల విధానం వెనుక, ఏ దేశంవున్నా సరే ఒక విధంగా వుండాలని అన్నారు.

ఒక దేశం మద్దతునిచ్చే ఉగ్రవాదం ఒక రకమైన యుద్ధమే. నీ మీద ఇతరులు యుద్ధం ప్రకటిస్తే, చూస్తూ వూరుకోని కూర్చుండి, కాంతితోనే వున్నామన్నట్లుగా అభినయించలేము గదా అన్నారు.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ డి. ఎస్. మోహ్

"పీర్లెస్" జాతీయానికి ప్రధానికి 27 మంది ఎం. పి. ల వినతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : ఆస్ట్రిలెక్సా జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెనీని జాతీయం చేయాలని కోరుతూ 27 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన ఒక విజ్ఞప్తి పత్రాన్ని, నేడు ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీకి అందజేశారు.

దాదాపు అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన యీ సభ్యులు, యీ కంపెనీ నిర్వహించేవ్యాపారంకేంద్రం1978లో శాసనం చేసిన ప్రయివేట్ చిట్స్, అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ (నిషేధ) చట్టం పరిధి క్రిందికి వస్తుంది గనుక, యిది నిషిద్ధం అవుతున్నదని తమ విజ్ఞప్తి పత్రంలో అన్నారు.

కలకత్తా హైకోర్టుతీర్పువలన 4 వేల మంది పనులు ఉద్యోగులు, 4 లక్షల మంది హోల్డర్‌ల గల 2 కోట్లమందిపైగా సర్టిఫికేట్ హోల్డర్‌ల భవిష్యత్తును అస్తవ్యస్తం చేసినవే, వారిలో, అనిశ్చిత పరిస్థితిని చేలరేపిందని పేర్కొన్నారు.

ఆ కంపెనీ వ్యవహారాలను అన్నింటినీ తాను పరిశీలిస్తున్నట్లు విజ్ఞప్తిని తమకు అందించిన శ్రీ వాసుదేవ ఆచార్యకు ప్రధాని హామీ ఇచ్చారు. దీనిపై వంతకాలు పెట్టినవారిలో శ్రీయుతులు జీవేన్ మోహ్, ఇంద్రజిత్‌గుప్త, సి. మాధవరెడ్డి, మదుదండావతే, సి. జంగారెడ్డి ప్రభృతులున్నారు.

ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టరుపై శాసనసభ్యుని ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25 : రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఏ. యస్. రామ్‌మోహనరావు కులతత్వంతో తలబిడును తనంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్‌కు చెందిన మాజీ శాసనసభ్యుడు శ్రీ డి.కె. సమరసింహారెడ్డి ఆరోపించారు.

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాలపట్టణంలో బస్‌స్టేషన్, బస్ డిపోలను రు. 10.2 లక్షల వ్యయంతో నిర్మించేందుకు డాక్టరు చెన్నారెడ్డి హయాంలో మంజూరు లభించిందని ఆయనచెప్పారు.

శ్రీ సమర సింహారెడ్డి బుధవారం పత్రికా ప్రతినిధులు సమావేశంలో గత ఎనిమిది సంవత్సరాలుగా తాను, సంస్థ ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రులు, రవాణాశాఖ మంత్రులతో ఈ బస్‌స్టేషన్ నిర్మాణానికి జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను అందజేశారు.

రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా తాను ఆర్. టి. సి మేనేజింగ్ డైరక్టర్ శ్రీ రామ్‌మోహనరావును ఈ బస్సుస్టేషన్ గూర్చి చర్చించేందుకు 1981లో వెళ్ళగా 45 నిమిషాలు బయటకువచ్చి వున్నప్పటికీ తనకు ఇంటర్వ్యూ లభించలేదని శ్రీ రెడ్డి చెప్పారు

చివరకు ఈబస్సుస్టేషన్ నిర్మాణాన్ని శ్రీ రామ్‌మోహనరావు కులానికిచెందిన కంట్రాక్టర్‌కే అప్పగించడం జరిగిందనీ, మొదట్లో ప్రతిపాదించిన బస్సుస్టేషన్‌ను కుదించటమేగాకుండా కట్టిన బస్‌స్టేషన్‌ను నానిరకంగా కట్టారని ఆయన ఆరోపించారు.

కుదించిన ఈ బస్ స్టేషన్‌ను ఈనెల 14వ తేదీన రవాణాశాఖ మంత్రి శ్రీ జానారెడ్డిచే ప్రారంభింప చెయ్యాలని ప్రతిపాదించగా స్థానిక ప్రజలు, అఖిలపక్ష కార్యాచరణ సంఘం అందుకు నిరసనగా ఉద్యమం జరిపి, కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారని ఆయన చెప్పారు

మొదట్లో అనుకున్న ప్రకారం పూర్తి బస్‌స్టేషన్ నిర్మాణం చేయకపోవడానికిగల కారణాలను, నానిరకం నిర్మాణం గూర్చి విచారణ జరపాలని శ్రీ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు

ఒక చిన్న అధికారి అహంకారానికి ప్రజల సౌకర్యార్థం నిర్మించే బస్‌స్టేషన్ వని ఇలా కావలసిందే అని ఆయన ప్రశ్నిస్తూ ఆర్. టి. సి మేనేజింగ్ డైరక్టర్‌పై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని ఆయన కోరారు.

క్రీడారంగం:

ఈస్టు బెంగాల్ గెలుపు

కలకత్తా, ఏప్రిల్ 25 : అల్‌ఎయిర్ లైన్స్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలో పంజాబ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు జట్టును ఒకే ఒక్క గోల్‌తో ఓడించి ఈస్టుబెంగాల్ జట్టు సెమి ఫైనల్స్‌కు చేరింది.

ఆట 56 నిమిషంలో గోల్ సాధించడం జరిగింది.

ఆటలో తూర్పుబెంగాల్ జట్టు క్రీడాకారులదే మొత్తం అంతా పైచేయిగా కనపడ్డింది. అసలు వాడ యిం కా ఎక్కువ వ్యత్యాసంతో గెలవ వలసి ఉంది.

బిల్ ఎడ్రిచ్ మృతి

లండన్, ఏప్రిల్ 25 : ఇంగ్లండు మాజీ టెస్టు క్రీడాకారుడు బిల్ ఎడ్రిచ్ (70 సం)మృతి చెందారు.

ఎడ్రిచ్ 39 టెస్టులలో అరవై 2440 పరుగులు సాధించాడు. 6 సెంచరీలు కూడా చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం అయిన టెస్టు క్రికెట్ వ్యాసంగానికి అంతరాయం కలిగించింది.

ఎయిర్ లైన్సు జట్టు సెమిఫైనల్స్‌కు చేరిక

లొండాయి, ఏప్రిల్ 25 : ఆగాఖాన్ హాకీ పోటీలో నార్త్ యాస్టరన్ రైల్వే జట్టుపై ఇండియన్ ఎయిర్ లయిన్సు జట్టు 5-3 గోల్స్ తేడాతో గెలుపొంది సెమిఫైనల్స్‌కు చేరింది. ఇండియన్ ఎయిర్ లయిన్స్ జట్టులోని మహీంద్ర పాల్‌సింగ్ హ్యాట్‌ట్రిక్ సాధించాడు.

మంగళగిరిలో మంచినీటి కటకట

మంగళగిరి, ఏప్రిల్ 25 : గం 10 రోజులుగా మంగళగిరిలో కుళాయిలకు నీరు రావడంలేదు. ఈ విషయమై కమీషనర్‌ను అడుగగా ప్రస్తుతం ఉన్న 15 హెచ్. పి. మోటార్లను మార్చి 25 హెచ్ పి మోటార్లను బిగించడానికి పబ్లిక్ హెల్త్ వారికి ఇచ్చామని. ఆ పనిని పబ్లిక్ హెల్త్ వారు కాంట్రాక్టరుకు అప్పగించారని, మోటార్ మాత్రం బిగించారు కాని పబ్లిక్ హెల్త్‌వారు దానిని మున్సిపాలిటీవారికి అప్పగించలేదని అయన చెప్పారు. ప్రజలు మంచి నీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు.(క)

20 ఏళ్ళ క్రితం ఇచ్చిన స్థలాలు స్వాధీనం: మాజీ సైనికుని నిరసన

రాజమండ్రి, ఏప్రిల్ 25: ఇక్కడికి పడమరవైపున కడియం మండలం దగ్గరి వున్న జేగురుపాడు వద్ద ఇరవైఐదేళ్ల క్రితం సంవత్సరాల క్రింద ఎక్స్ సర్వీస్ మెన్‌కి భూమిలేని పేదవారికి దుంగారు చేసిన 250 ఎకరాల స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని కడియం మండలం రెవిన్యూ అధికారి ఉత్తర్వు ఇవ్వడం పట్ల ఈ స్థలాల లబ్ధిదారులు తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నారు.

65 మందికి కేటాయించిన ఈ భూములలో డీడిగుమిడి, మామిడి తోటలను కూడా లబ్ధిదారులు పెంచుకున్నారు. ఈ ప్రాంతమంతా "స్మాల్రీ" స్థలంఅయిన కారణంగానూ, ఇరిగేషన్ సదుపాయాలు లేనందున సరైన విధంగా తోటల పెంపకం జరగటం లేదని లబ్ధిదారులలో ఒకరైన శ్రీ వై. పోతరాజు తెలియ జేశారు. తాను ఇంతవరకు తనకు కేటాయించిన 5 ఎకరాల స్థలంలోనైన అయిదువేల రూపాయలకు పైగా ఖర్చుపెట్టానని కూడా ఆయన చెప్పారు.

దేశానికి తాము అందించిన సేవలకు, త్యాగాలకు గుర్తింపుగా ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని తిరిగి తీసుకోవటం తమను అవమానించటమేనని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

తేదీ పార్వతి ఒకటోన్నర కిలోమీటరుల దూరంలోవున్న కోస్టల్ పేపర్ మిల్స్‌వారికి యీ స్థలాలను ఇవ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు

రెండు దశాబ్దాల క్రితం తమకు కేటాయించిన యీ భూములను తిరిగి తీసుకోకుండా చూడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

శ్రీ మేడగిరి సత్యనారాయణ, శ్రీ గవర్రాజు సమావేశంలోపాల్గొన్నారు (వి)

ఆలయ కళల్లో డిగ్రీకోర్సు

వైజాగ్, ఏప్రిల్25 : తిరువాన్మియూర్ దేవస్థానం దీన్ని నిర్వహించే క్షేత్రకళా పీఠం (ఆలయ కళా విద్యాలయం) ఆలయ కళలలో డిగ్రీకోర్సును ప్రారంభిస్తుందని దేవస్థాన అధ్యక్షులు శ్రీ ఎన్. రామ్‌మోహన్ నాయర్ తెలియజేశారు.

ఈ కోర్సు ప్రారంభించేందుకు గాని ఈ పాఠశాలను అనుబంధం చేసుకొనడానికి అన్నమలై విశ్వవిద్యాలయం అంగీకరించిందని శ్రీ నాయర్ తెలిపారు.

దు 5 లక్షల కళాశాల భవనానికి శ్రీ నాయర్ విన్న శంకుస్థాపన చేశారు.

ఈ పాఠశాలను అనుబంధంగా ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పేందుకు కేంద్రం గ్రాంటు నివ్వడానికి అంగీకరించిందని ఆయన చెప్పారు.

చండమేళం, నాదస్వరం వంటి వివిధ ఆలయ కళాంశాలలో 90 మంది విద్యార్థులు మూడేళ్ళ శిక్షణ పొందుతున్నారు.

శ్రీరామచంద్రునికి "కవి విడంబనం"

రామచంద్రపురం, ఏప్రిల్ 25 : శ్రీరామనవమి సందర్భంగా, ఇక్కడి ఆగస్త్యేశ్వరాలయంలో, "సాహిత్య లహరి" ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, ప్రముఖకవి, విమర్శకుడు శ్రీ గరిగిపాటి శ్రీరామమూర్తి తాము రచించిన "కవి విడంబనము" అనే కావ్యాన్ని తమ ఇష్టదైవమైన "శ్రీరామచంద్రునికి" సమర్పించి కావ్యపఠనం చేశారు.

సాహిత్యలహరి తరపున శాసనసభ్యులు శ్రీ మునుమూరి సాంబశివరావు మూర్తి "సంగీత సాహితి కవితా సుధాకర్" అన్న బిరుదుతో శ్రీ గరిగిపాటిని సత్కరించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కనకదండి రామబ్రహ్మం మాట్లాడుతూ, "కవి విడంబనము" సహాత్వంతో కూడిన వ్యంగ్యకావ్యమని ప్రశంసించారు

కవి శ్రీ గరిగిపాటి బహుముఖ ప్రజ్ఞను కొనియాడుతూ, గ్రంథప్రశంస చేస్తూ శ్రీవై. వి యస్. కృష్ణరాజు, శ్రీ ఏ. బి శంకర శాస్త్రి ప్రసంగించారు.

"కవి విడంబనంలోని కొన్ని పద్యాలను ఉదహరిస్తూ, సరళమైన సులోచకమైన శైలిలో కావ్యం నడచిందని "సాహిత్యలహరి" అధ్యక్షులు శ్రీ నాగం వేంకటరమణమూర్తి అన్నారు.

వివరణాత్మకమైన ప్రసంగంచేసిన శ్రీ గరిగిపాటి, తమకు జరిగినసన్మానానికి ఉపకారికి కృతజ్ఞతలు తెలిపారు (క)

సాయంత్రం :

1-45 మార్-బాహర్
2-10 ప్రాగ్గెర్‌రాక్
2-35 యువవేదిక
3-00 ప్రకటించవలసి ఉంది
3-25 టాస్ బరి
6-00 ప్రారంభ ప్రకటనలు
6-15 కార్యక్రమ వివరాలు
6-20 లాంగ్ ప్లే

రాత్రి

8-10 సప్తాహికి
8-40 సమాచార్
9-05 సీరియల్ (హిందీ)
9 30 వార్తలు
9-50 హిందూస్తాన్ పెట్రోలు (డాక్యుమెంటరీ)
10-20 కవి సమ్మేళన్
12-00 వార్తల శీర్షికలు

డ్యూక్ ఆఫ్ విండ్సార్ సతీమణి కాలధర్మం

లండన్, ఏప్రిల్ 25 : విండ్సార్ ప్రభ్విణి లేదా "ది డచెస్ ఆఫ్ విండ్సార్" 89వ ఏటా నిన్న గుడువారంనాడు పారిస్ సమీపానగల తమ నివాసంలో కాలధర్మం చెందారు. ఈ మృతి చెందిన డచెస్ ఆఫ్ విండ్సార్ ఎడ్వార్డ్ రాజును ప్రథమంగా కలుసుకోటానికి ముందు ఆమెకు రెండువివాహాలు జరిగాయి.

బ్రిటిషు రాజుగా వుండవలసిన వ్యక్తి విడాకులు పుచ్చుకున్న స్త్రీని వివాహం చేసుకోరాదనే కట్టడి వుండటంవలన, సింహాసన త్యాగమో వివాహ నిర్ణయాన్ని మానుకోటమా అనే సమస్యతో కొంత కాలం గడిపిన అష్టమ ఎడ్వార్డ్ శ్రీమతి సింప్సన్ (అప్పటికి ఆమె పేరు అదే)ను పెండ్లి చేసుకోటానికే నిర్ణయించి 1936 డిసెంబరు 11న సింహాసన పరిత్యాగం చేశారు. అష్టమ ఎడ్వర్డురాజు అప్పటి నుంచి "డ్యూక్ ఆఫ్ విండ్సార్"గా వుండిపోయారు. శ్రీమతి సింప్సన్‌ను ఆయన ప్రాన్సులో 1938లో వివాహం చేసుకొన్నారు. ఆమె అప్పటి నుంచి "డచెస్ ఆఫ్ విండ్సార్"గా వ్యవహరింపబడుతూ వున్నారు.

కడచిన 6 ఏళ్ళుగా ఆమె దాదాపు అపస్మారక స్థితిలోనే వున్నారు. రాజకుటుంబంలో ఆమెకు ప్రిన్స్ చార్లెస్ అంటే అమితమైన మక్కువ.

ప్రిన్స్ చార్లెస్ వివాహం చేసుకొన్న విషయం కూడా ఆమెకు తెలియదు. ఆమె వ్యవహారాలన్నీ మొదటి నుంచి ఆమెకు న్యాయవాదిగావున్న మజాలీ బ్లూమ్‌చూస్తూ నెలకి ఒకదపా ఆమె నివాసానికి వచ్చి వెడుతుండేవారు.

1936 చివరలో బ్రిటిషు సింహాసనాన్ని పరిత్యజించిన అష్టమ ఎడ్వర్డు రాజు సతీమణి.

అమెరికాసం.రా.లోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ఆమె జన్మించారు. ఆమెకు పుట్టినప్పుడు పెట్టిన పేరు బెస్సీ వాలిస్‌వార్‌ఫీల్డ్.

1930లో అప్పటి ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌గా మాత్రమే వుండిన అష్టమ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. చైత్రమాస బ. విదియ : శనివారం

1986 వ సం. ఏప్రిల్ 26: శనివారం. బ. విదియ : వ. 11-18 విశా: ఉ. 6-58. అనూరాధ : తె. 4.18. వర్జ్యం : వ. 10-31. మొదలు 11-56 వరకు.

1986వ సం. ఏప్రిల్ 27: ఆదివారం. బ. తదియ : ఉ. 7-51. తదియ : తె 4-38. జ్యేష్ఠ రా. 1-50 వర్జ్యం: వ. 9-19 మొదలు 10-45 వరకు.

శ్రీ క్షయనామ సం. చైత్రమాస బ : విదియ 26-4-1986 శనివారం

వినోదం కలిగించే పరిణామం

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్ ఒకప్పుడు పేరుమోసిన చలనచిత్ర నాయకుడు కాబట్టి ఆ రాష్ట్రం రాజకీయాలలో వినోదం కలిగించే పరిణామాలు తరుచు వస్తూఉంటాయనవచ్చు. ఆయన కొంతకాలం కింద తమతోబాటు సినిమాలలో నటించిన శ్రీమతి జయలలితకి తమ పార్టీ అయిన అఖిల భారత అన్నా ద్రావిడ మున్నేట్ర కళగమ్‌లో ప్రముఖస్థానాన్ని కల్పించటానికి ప్రయత్నించారు. అ. భా. అ. ద్రా. ము. క.లో శ్రీ రామచంద్రన్‌కి తప్ప ఇంకెవరికీ చెప్పుకోదగిన ప్రాముఖ్యం ఉండదు కనుక ఆయన ప్రయత్నంయొక్క అంతరార్థం ఏమిటో తెలుసుకోవటం కష్టం. బహుశ ఆయన తమ పార్టీలో తమకి ఇష్టంలేనివారి పలుకుబడిని తగ్గించటానికే ఈ పని చేసి ఉండవచ్చు. ఏమి అయితేనేమి, ఈ ఎత్తు అంతగా పనిచెయ్యలేదు. మే డే నాడు ఎవరు ఎక్కడి ఉత్సవాలలో పాలుగొనాలన్న విషయమయి శ్రీమతి జయలలిత కొన్ని ఆదేశాలు ఇచ్చినప్పుడు 21 మంది మంత్రులు వాటి ప్రకారం నడుచుకోవటానికి ఒప్పుకున్నారు. శ్రీ వీరప్పన్ అనే మంత్రి ఒక్కరు మాత్రమే ఆమె ఆదేశాలని శిరసావహించమని అన్నారు. అప్పటిలో శ్రీమతి జయలలిత అ. భా. అ. ద్రా. ము. క. కి ప్రచార కార్యదర్శిగా ఉండేవారు.

శ్రీమతి జయలలిత తమ పార్టీ నాయకుడిని బహిరంగంగా ఎంత స్తుతించినప్పటికీ హటాత్తుగా ఆమెకి ఆయన అనుగ్రహం పోయినట్లు తోస్తుంది. ఆమె అభిమానసంఘాలని వెంటనే రద్దు చెయ్యమని శ్రీ రామచంద్రన్ ఒక ఆర్డరు ఇచ్చారు. ఈ ఆదేశాన్ని ఆయన పార్టీవారు అందరూ పాటించలేదు. శ్రీమతి జయలలిత పరోక్షంగానే అయినా ఎదురు తిరిగి ఉండవచ్చు. అయితే, ఇప్పుడు శ్రీ రామచంద్రన్ ఇంకొక సినిమా నటిని "పయికి తీసుకు" రావటానికి నిర్ణయించుకున్నారని తెలుస్తోంది వెన్నిరాడయి నిర్మల అనేనటీమణిని ఆయన తమిళనాడు శాసన మండలికి నియమింపచేశారు. దివాలా ఎత్తినవారు ఈ శాసన సభలో సభ్యులుగా ఉండటానికి వీలు లేదు. శ్రీమతి నిర్మల కొంత కాలంకింద దివాలా పిటిషను పెట్టుకున్నారు. శ్రీ గోపాలన్ అనే ఒక సంఘ సేవా సంస్థ కార్యదర్శి ఈమె నియామకాన్ని వ్యతిరేకిస్తూ కేసు పెట్టారు. ఆయన దావాకి కోర్టులో ప్రవేశం దొరకుతూ ఉండగానే శ్రీమతి నిర్మల కోర్టుకి రు. 10 లక్షలు డబ్బు చెల్లించారని ఇద్దరు న్యాయమూర్తులు ప్రకటించారు. దీనితో ఆమె శాసనమండలి సభ్యత్వానికి అభ్యంతరం పోయినట్లే తేలిపోయింది.

ఒకనాడు దివాలా తీసిన వ్యక్తికి హటాత్తుగా పది లక్షల రూపాయలు ఎక్కడ దొరికాయని కొందరు అడుగుతున్నారుట. ఈ ఉదంతం వెనుక శ్రీ వీరప్పన్ హస్తం ఉన్నదని చెప్పబడుతోంది.

దిగజారిన పరిస్థితి

ఆసియా ఖండంలో, పసిఫిక్ మహా సముద్ర ప్రాంతపు దేశాలలో 1984 లో వ్యవసాయోత్పత్తి అభివృద్ధి జనాభా అభివృద్ధి కన్నా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరంలో వ్యవసాయం 4.4 శాతం చొప్పున అభివృద్ధి చెందిందిట. ప్రపంచం మొత్తంమీద అభివృద్ధి 5.1 శాతం ఉందని తెలుస్తోంది. 1984లో చీనా సాధించిన అభివృద్ధి 7.6 శాతం ఉంటే భారతదేశం తాలూకు అంకె 1.5 శాతం మాత్రమే ఉన్నట్లు ఈ వివరాలన్నీ తెలిపే ఒక ఐక్యరాజ్య సమితి నివేదిక తెలుపుతోంది ఈ ప్రాంతపు దేశాలన్నిటిలోనూ లావ్ రిపబ్లిక్ 16.7 శాతం అభివృద్ధితో అందరిని మించిపోయినట్లు చెప్పబడుతోంది.

వ్యవసాయోత్పత్తి అంటే ఆహార ధాన్యాలే కాకుండా పప్పు దినుసులు కూడా ఉంటాయి అందుచేత పయి అంకెలు ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత తక్కువగా ఉన్నదో సూచిస్తాయి. ఈ దేశాలలో తగిన పోషక ఆహారం లభించటంలేదని భావించక తప్పటం లేదని నిపుణులు అంటున్నారు. పోషక ఆహారంలో ఉండే శక్తిని కాలరీలలో లెక్కవేస్తే ముసుపటికన్నా తమ స్థితిని మెరుగుపరుచుకున్న దేశం మాల్దీవులు ఒక్కటేనట. బంగ్లాదేష్, లావ్ రిపబ్లిక్, నేపాల్, సాపువా, శ్రీలంక, భారత దేశం, పాకిస్తాన్‌ల పరిస్థితి కొంత దిగజారిందిట. ఈవిషయంలో చెప్పుకోతగిన ఉత్పత్తి సాధించిన దేశాలు బర్మా, చీనా, ఇండోనేసియా, మంగోలియా, ఫిలిప్పయిన్స్, పమోవా, మలేసియా, కొరియా, తాయిలాండ్, ఫిజీ, టోంగాలు మాత్రమేనట.

పెద్దిభొట్లవారి కథాసృష్టి విషాదానుభూతి

కథా రచయితలు అనేక రకాలుగా ఉంటారు. వాస్తవికతకు రంగులు పూసి వాళ్ళు కొంతమంది. అవాస్తవికతకు హారతి పట్టే వాళ్ళుకొంతమంది. కాల్పనికత కలల్లో జీవితాన్ని ఈడులాడించే వాళ్ళు కొంతమంది. కథా రచనలో సుబ్బరామయ్యగారు కఠోరమైన సామాజిక వాస్తవికతకు తిలుగులేని వ్రతికిని. 1959 నుంచి రచనా వ్యాసంగాన్ని ప్రారంభించిన పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారు ధ్రువతారా, వంతెన, ముక్తి, చేదుమాత్ర, అంగారతల్పం, కాలతున్న పూలతోట మొదలైన నవలలు, నయనతార, నీవు, మునుడు, పొగమంచు మొదలైన కథాసంకలనాలు, ఇవిగాక కళ్ళతోడు అనే మరో సంకలనం వరకూ రచన సాగిస్తూనేఉన్నారు. సుబ్బరామయ్యగారికి కథ రాయటం వ్యసనంకాదు. కథ రాసే సందర్భం ఉంటేనే కథ రాస్తాడు. ఈ మధ్యనే ఒక మిత్రుడు ఆయన్ను ఏమండీ! మీరి మధ్య కథలు రాయటంలేదేం?" అని ప్రశ్నిస్తే "ఇదేం ప్రశ్నఅండీ! కులాసాగా ఉన్నారా? బాగున్నారా? అని అడిగితే నేను చాలా సంతోషించేవాణ్ణి" అన్నాడాయన. నాకు సుబ్బరామయ్యగారు కథారచనలో ఒక వైయక్తికప్రత్యేకత కలిగిన రచయితగా కనిపిస్తాడు. ఆయన ప్రత్యేకతను ఆయన రచనల్లోంచి వెలికి పట్టుకోవటం శ్రమతో కూడిన పనే మీ కాదు. ప్రస్తుత ఈ వ్యాసం కళ్ళతోడు కథా సంకలనానికి మాత్రమే పరిమితమైంది.

సుబ్బరామయ్యగారు కథా రచన మొదలు పెట్టిన కాలంలో పాత్రుల మార్కు కథలు తెలుగు వార పత్రికల్ని ఊపేస్తున్నై. అప్పాయి, అమ్మాయి ప్రేమ మధ్యలో అర్థంకులు చివరకు సుఖాంతం. ఈ విధమైన కథలు వేలం పెట్టిగా తెలుగుపత్రికల్లో వివరీతంగా ప్రచురించబడుతున్నై. ఈ భావతెరటం పాఠకుల్నీ, రచయితల్నీ కూడా ఒక ఊపు ఊపుతున్నకాలంలో సుబ్బరామయ్యగారు చలించకుండా తన మానాన తను కథ ఎక్కడో కథలు రాశాడు. కథ చదువుతున్నప్పుడు జీవితాన్ని చదివిన్నట్టుంటారు. చూసినట్టుంటారు. అంతేగాని కథల్ని పేరుస్తున్నట్టు ఉండకూడదు సుబ్బరామయ్యగారి కథల్లో జీవితం కనబడుతుంది అయితే ఆ జీవితం చాలా కఠోరమైనది, వాస్తవమైనది, సూటికి తొంభైమంది అనుభవిస్తున్న జీవితమది.

కథ తాయలంలో ఎన్ని పద్ధతులున్నా, రచయిత కథను ఎన్ని మెలికలు తిప్పినా సుబ్బరామయ్యగారి రచనా పద్ధతి కథను చెప్పే పద్ధతి, కథల్లో ఆయన శైలి సంధానాత్మకం కాదు, వర్ణనాత్మకమే. కథ నడుస్తున్నంత సేపూ రచయిత ఎక్కడా కూడా వెలికి రాడు కథకుడు. సామాజిక జీవితం పట్ల ఆయన పరిశీలన నిశితమైంది. ఏ విధమైన రంగులేని వాస్తవాల స్వరూపం ఆయన కథల్లో కనబడుతుంది. కథా వస్తువుకు అనుకూలమైన వాతావరణ సృష్టి సుబ్బరామయ్యగారి కథల్లో అపూర్వంగా ఉంటుంది ఎట్లాంటి సంఘటనను చిత్రం చేటప్పుడైనా సరే అనవసరమైన ఉద్రేకంగాని, ఆడంబరమైన ఉపన్యాసాలుగాని, రచయిత మధ్యలో ప్రవేశించి ఉపదేశాలు ఇవ్వటంగాని ఉండవు. "సుబ్బరామయ్యగారి కథల్లో ఎలిమెంట్ ఆఫ్ డ్రామాగాని. కొసమెరుపుగాని ఉండవు. కథ బ్రేకింగ్ పాయింటికివచ్చి ఆక్కడ ఆగిపోతుంది. ముఖ్యంగా ఆయన నెరేటివ్ కెపాసిటీకి శిల్పం తలవంచుతుంది. సంధానణాబాధుర్యంతో కథలు వారికి నచవవు ఎమోషనల్‌గా. పోవర్‌ఫుల్ అయిన దృశ్యాలు ఈయనరాయరు ఎంత బలమైన బరువైన సన్నివేశమైనా అండర్ స్టేట్‌మెంట్ ద్వారా మనముందుంచి మన మనస్సు గిల గిలా కొట్టుకొనేలా చేస్తాడు ఇది చీరికిమాత్రమే అలవాటయిన ఒక ప్రత్యేకమైన పద్ధతి" అని సుబ్బరామయ్యగారికథనశిల్పాన్నిగురించి పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు చెప్పారు. ఈ ప్రత్యేకతే ఈ తరం కథారచయితల్లో సుబ్బరామయ్యగార్ని ఒక విశిష్ట కథకుడుగా నిలబెట్టగలిగింది.

రచనను సీరియస్‌గా పట్టించుకున్న రచయితకైనా సోషియల్ ఎవేర్నెస్ ఉంటుంది. సుబ్బరామయ్యగారి ప్రతికథలోనూ ఈసోషియల్ ఎవేర్నెస్ కనబడుతూనే ఉంటుంది. సామాజిక జీవితంలో ఉన్న వాస్తవికత రచయిత రచనకు ప్రాణమైనప్పుడు ఆ రచయిత ఈ జీవితాన్ని ఉన్నది ఉన్నట్లు చిత్రిస్తే చాలా లేక రచయితే తను చేసే రచనలో పరిష్కార మార్గాన్ని కూడా సూచించాలా అనేది ఎప్పట్నించో ప్రశ్నలు. కొంతమంది రచయితలు బాహ్యంగానో. వ్యంగ్యంగానో తమకు తోచిన పద్ధతిలో పరిష్కారమార్గాన్ని సూచించారు మరి కొంతమంది ఆ మార్గాన్ని పాఠకుల ఆలోచనకు. విశ్లేషణకు వదిలేశారు. సుబ్బరామయ్యగారి కథల్లో గట్టు వాస్తవికతే కనబడుతుంది. దానికి పరిష్కారం చదువుకున్నవారు ఆలోచించవలసిందే.

కళ్ళతోడు కథలో స్వాతంత్ర్యానికి పూర్వానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం జీవన దృక్పథంలో వచ్చినమార్పు ఆ మార్పు మానవుల్లాంటి వాళ్ళమీద ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపిందో రచయిత చెప్పినట్లుగాకుండా చెప్పారు, కథా ప్రారంభంలోనే "చుట్టూ కనుచూపుమేర ఎటుచూసినా చీటలువారిన భూమి... భూమాత ఒళ్ళంతా కళ్ళు చేసుకొని మబ్బులకోసం ఆకాశంవంక దీనంగా చూస్తున్నట్టుంది... కుళ్ళు తిరుగుతూ ఎర్రని దుమ్ము లేచుతూ వేడిగాలి .." ఇట్లా మానవుని కథలోకి ప్రవేశపెట్టేముందు వాతావరణాన్ని సూచించటంలో బతుకులో కరుపైన అకువవ్వడనం ధ్వనిస్తోంది తరువాత కథంతా ఈవర్ణనకు అనుకూలంగానే సాగుతుంది. మానవుడు ఎంతో ఆశపడే వెన్నుకున్న కళ్ళతోడు పగిలటంలో గూడా విషాదం కాలాకు ఈ విషాదపు ఒడే కనబడుతుంది అలాగే కథలోగాంధీ, ఇంటర్వ్యూకథలోనుబ్బు, పద్మవ్యూహం కథలో రవీంద్ర, వైద్యనాథన్, పరమహంస ఈ యువకులందరూ ఈవాతావరణంలో ఉన్న ప్రస్ట్రేషన్‌కి తిరుగుబాటే ప్రరూపాలు. దుర్దినంకథలో కనకయ్యశాస్త్రి దాళ్ళలో బతికిఉన్న వాణ్ణి నిలాపునా చంపి వెయ్యగలిగినంత విషాదం ఉంది. పరీ సాంఘిత్రికథ ఈ వ్యవస్థ మానాల్ని ఎట్లా అమ్ముతోందో ముజువు చేస్తుంది దగ్ధగీతం చాలా గొప్పకథ దగ్ధమైపోతున్న నిలువలకు ఈ కథ ప్రాతినిధ్యంవహిస్తుంది. కళను సొమ్ము చేసుకుని కళాజీవులను బలిపీఠానికి ఎరకావించే వ్యక్తులు ఈ సమాజంలో కోకొల్లలు. ఈ కథలో పంకజవల్లి మరణం దానికి కారణమైన పరిస్థితులూ చూస్తే ఈ సమాజంలో ఏ విలువకీ విలువలేదని అర్థం అవుతుంది ఇట్లాగే క్రమ, కోరిక, ఏసీ రన్నర్ కథలు.

ఈ సంకలనం అంతా చదివిన పాఠకుడు ఏమీ కనిపించని పొగమంచులో ఉన్నట్టుగా, దట్టమైన చీకట్లో ఉన్నట్టుగా. ఏకాకిగా చిట్టడవిలో చిక్కుకు పోయినట్టుగా అనుకుంటాడు ఎంచేతంటే ఎక్కడా వెలుగురేఖ కనబడదు బతుకు శాలాకు ఆశ కనబడదు. పోనీ ఇవాళ కాకపోతేరేపైనా బాగుంటుందనే ఊహకు కూడా ఆస్కారంలేదు, పాఠకుడు ఉక్కిరి బిక్కిరై పోతాడు. ఈ సమాజం ఇట్లా ఎందుకుంది? అని ఆ తడువాత ఎప్పుడైనా ఆలోచన మొదలు పెడతాడేమో! ఇన్ని కథలు - భరించలేని విషాదాత్మకాలు ఒక్కచోట ఒకేసారి చదివితే తగిలే షాక్‌ని తక్కువగా అంచనా వెయ్యకూడదు. చీకట్లోంచి వెలుగులోకి పాగించే ప్రయాణంలో వెయ్యి వోల్టుల విద్యుద్దీపం లేకపోతే పోనీ కిరసనాయిలు దీపమైనా ఉంటే బాగుండును గదా!

-టి. యల్. కాంతారావు

వారానికోరోజు

మగవారు కూడా పిల్లల్ని కంటారా?

పిల్లల్ని కనడం ఆడవారికి మాత్రమే సాధ్యమని ఇంతవరకూ అనుకుంటూ వచ్చాము అయితే మగవారు కూడా పిల్లల్ని మనాయాసంగా కనగలరని ఆస్ట్రేలియాకి చెందిన వైద్య నిపుణులు ప్రకటించడం విస్మయాన్ని కలిగించినా, అది వాస్తవం! ఆడదానికి మాతృత్వం ప్రకృతి ప్రసాదించిన వరమని ఎంతో మంది అంటూ ఉంటారు. అటువంటి వరం మగవారికి కూడా ప్రకృతి ప్రసాదించే ఉందని మెల్‌బోర్న్‌లోని "క్వీన్ విక్టోరియా మెడికల్ సెంటర్"కి చెందిన పరిశోధకులు స్పష్టంగా చెబుతున్నారు!

1960-65 మధ్యకాలంలో అమెరికాకుచెందిన శస్త్రవైద్యులు ఒకతోకలేని మగకోతి ఉదరంలో (గర్భకోశం ఉండే ప్రసక్తేలేదు!) ఫలదీకరణం చెందిన పయుక్త బీజకణాన్ని పెరగనిచ్చి నాలుగు నెలల పిండం అయ్యేవరకుపెరుగుచూశారు. ఆడకోతి గర్భకోశంలో పిండాభివృద్ధి సమయంలో ఎలాంటి మార్పులు వస్తాయోఅలామరికగాఅలాంటి మార్పులే మగకోతి ఉదరంలో కూడా రావడం గమనించడగ్గ విశేషమనివారు వ్యక్తపరిచారు. మగకోతిలో పెరుగుతున్నపిండాన్నిఅలాగే నెలలు గడిచాక శస్త్రచికిత్స ద్వారా తీసివేసారు. మామూలుగా అయితే ఈ శోకలేని కోతిలో గర్భధారణ సమయం దాదాపు ఏడు నెలలు ఉంటుంది కాని, ఎన్నో కారణాలవల్ల శాస్త్రజ్ఞులు అంత వరకూ వేచిచూడలేదు. ఈ ప్రయోగం మగవాడు కూడా పిల్లల్ని కనే సామర్థ్యాన్ని, అవకాశాన్ని కలిగి ఉన్నారని నందేహం లేకుండా రుజువుచేస్తుంది

మే 1979 ప్రాంతంలో న్యూజిలాండ్‌లో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. ఒక స్త్రీకి శస్త్రచికిత్సచేసి గర్భకోశాన్ని తొలగించారు. అంటే గర్భం దాల్చే అవకాశం ఆమెకు దాదాపు లేనట్లే నని గ్రహించగలగాలి. అయితే ఆమె గర్భవతి అయింది. పంకోచించడంచేత ఆమె ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు. అయినప్పటికీ వైద్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్‌లు ఆమె గర్భవతిఅని నిర్ధారణ చేసారు. అంతేకాక ఆమెకు గర్భకోశం లేనందువల్ల ఉదరంలోనే పిండం పెరుగుతున్నట్లుకూడా తెలుసుకొన గలిగారు. సవమపాలూ పిండాకాశ్రచికిత్సచేసి పండంటి బిడ్డను ఆమె చేతుల్లోపెట్టాడు. ఈ సంఘటనవల్ల గర్భకోశం నిర్వహించేపాత్రను అసాధారణమైన పరిస్థితుల్లో ఉదరం నిర్వహిస్తుందని తెలిసివస్తుంది గర్భకోశానికి దీటుగా కాకపోయినా ఉదరంకూడా పిండ పరంరక్షణలో ఎంతో సామర్థ్యంతో వ్యవహరిస్తుందని పరిశీలనలు తేటతెల్లం చేస్తున్నాయి.

గర్భకోశానికి ఉదరం ప్రత్యామ్నాయంగా నిలదొక్కుకోవడమనే విషయంలో ఎవరూ ఏ విధమైన ఆక్షేపణలు చేయడంలేదు. దీంతో మగవాడుకూడా పిల్లల్ని అనాయాసంగా కనవచ్చుననే భావం ఎంతగానో ఊపిరిపోసుకొంది. ముఖ్యంగా సెక్స్ మార్పిడీలకు గురైన వారికి ఈ అంశం ఎంతగానో ఆశను కలిగించిందని చెప్పకతప్పదు. మగవారిగా ఉండి ఆడ వారిగా సెక్స్ మార్పిడీకి గురయిన వారిలో గర్భకోశం ప్రకృతి సిద్ధంగా స్త్రీగా జన్మించిన వారికి ఉన్నంత ఆరోగ్యంగా శక్తివంతంగా ఎటువంటి పరిస్థితులలోనూ ఉండలేదు నామమాత్రంగా గర్భకోశం ఉన్నప్పటికీ వక్రమ పిండాభివృద్ధికి అది వేదికగా నిలబడలేదు. పిండం ఎదుగుదలకు ఎంత మాత్రమూ సహకరించని ఆ గర్భకోశాలను శస్త్ర చికిత్సల ద్వారా తొలగించి ఉదరంలో పిండం పెరిగే "వాతావరణాన్ని" కల్పించడం అతిశీలికైన పనిగా బ్రూక్ ఆస్పత్రికి చెందిన శస్త్రవిపుణులు పెల్లడిస్తున్నారు. ఎటొచ్చీ ఉదరంలో పిండం సంపూర్ణంగా ఎదిగాక అంటే శిశువుగారూపొందాక జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించి ఆ శిశువును వెలికి తీయవలసి ఉంటుంది.

మగవారి ప్రమేయమేలేకుండా పిల్లల్ని కనడం మామూలైన ఈ రోజుల్లో మగవారు కూడా పిల్లల్నికంటారనే విషయం ప్రస్తుతానికి ఆశ్చర్యంగానే ఉన్నా మరికొన్ని నెలలో అది అతిసాధారణమైన విషయమైపోతుంది. అయినా పెస్టిట్యూట్‌లోనే పిండాన్ని పెంచగలిగినప్పుడు మగవారి ఉదరంలో దాన్ని పెంచడంఏమంత విచిత్రం కాకపోవచ్చు.

-డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు

"బిహార్ ప్రదేశమా?" బిహార్దేశమా?

ఆర్యా, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు తెలుగు మహిళా బిహార్ ప్రదేశం, "సాధారణ బిహార్ ప్రదేశం" అను పేర్లుగల వ్రణాళికలను ప్రకటించిరి. ఇవి మలివిపర్యస కేంద్రములని ప్రభుత్వమే స్పష్టీకరించెను. ఇతః పూర్వము వీనికి "విముక్తి" ఎతకము లని ఈ ప్రభుత్వమే పేరుపెట్టి యుండెను. "పేరులోనేమి వెన్నిధియున్నది" అని గిరీశం ఏనాడో చెప్పినను బిహార్ ప్రదేశం అనునామీకరణము పసందు అవమని తోపడు. మలివిపర్యనార్థము పోయినవారిని "బిహార్దేశమునకు పోయినారు"అని వ్యవహారములోనున్నది కాని "బిహార్ ప్రదేశమునకు పోయినారు" అనరు. అదియునుగాగ, అనాడు పోవు పది బిహార్దేశమునకే. కాని ఇప్పటివి కట్టడములు కావున వీనిని బిహార్నివాసములు అనియో, బిహార్నోక్తమునియో, అనవలసివచ్చును. బిహార్ ప్రదేశము అను సమాసము పరికాదు. ఇది బిహార్ ప్రదేశము అని యుండవలెను. బిహార్ ప్రదేశము అని పలుకుట కష్టసాధ్యం. "బిహార్దేశము." కులభోధ్వారణము. కావున ప్రభుత్వంవారి ఈ నూతన మలివిపర్యస కేంద్రములకు "బిహార్ ప్రదేశము"లా, "బిహార్దేశములా" అని ఉద్ధారణ చేయుటకై ప్రభుత్వమువారు అధికార భాషా సంఘపట్టులను, తెలుగు విశ్వవిద్యాలయ ప్రాధ్యాయులను సంప్రదించి తగు నిర్ణయం చేయుట ఆదుకోట్ల ఆంధ్రులకు శ్రేయోదాయకమై యుండగలదని విజ్ఞప్తి చేయుచున్నాను.

పద్దేశాయి తిరుమలరావు. 14/150 కమలానగరం, అనంతపురం-515001.

పెద్దల్లో పెద్ద

ఆర్యా, ఇటీవల "లోకసభ"లో వెల్లడైన ఆసక్తికరమైన విషయం ఆదాయపుపన్ను ఐకాయిలను గురించి ఎంతో పేరు ప్రతిష్టలున్న సినిమా నటీనటులు, నిర్మాతలు ఆ జాబితాలో చేరి యుండటం మామూలే. అందులో శ్రీయుతులు అంజాద్ ఖాన్ 53-43 (లక్షలలో) రాజ్‌కపూర్ 51-05. శ్రీమతి హేమామాలిని 45-47. జితేంద్ర 35-48. రాజేష్‌ఖన్నా 35-02. రేఖ 26-93. కిశోర్‌కుమార్ 26-25 శశికపూర్ 25-44 ఐకాయిలు చెల్లించవలసియున్నది. పైన పేర్కొనబడిన వారంతా 25 లక్షలపైచే ఐకాయిలు చెల్లించవలసియుండి, ఆదాయపు పన్ను ఐకాయిల్లోమా "పెద్దల్లో పెద్ద" అనిపించుకున్నారు.

సామాన్యులు, సగటు మనుషులు, ఒక వెల కరెంటు బిల్లు, చెల్లు వేయటం కాష్యం అనిగిలే. త్రుటిలో వెగటనిపించుకొని, పైసెల్లో పైసలతో పహా చెల్లు వేసి "బేష్" అనిపించుకొంటారు. అలాగే అదికారులు కూడా సామాన్యుల పట్ల తక్షణ చర్య అవలంబించుకాదు పహుళ్ళ విషయంలో! అదే విధంగా కోట్లకొద్ది ఆదాయం పన్ను ఐకాయిలు పున్న వారి వద్ద నుంచి వెంటనే వసూలు చేసి, ఆ మొత్తాలను, వికలాంగుల పేదల పింఛను వదకాలకు సమాయత్తం చేయాలి!

అలాగాకుండే పెద్దల్లో మరి కొంత మందినిన్నలు "పెద్దలుగా చేరే ప్రమాదం కూడా వుందని గ్రహించాలి.

చెలిపల సాంబశివరావు, ఎ. టి. అగ్రహారం, గుంటూరు 522004.

తెలుగు

తెలుగు యూనివర్సిటీ, మెడికల్ యూనివర్సిటీ పెట్టారుగా, పస్లోపని మనక్కూడా ఒక పాలిటెక్నిక్ యూనివర్సిటీ పెడితే బాగుణ్ణు.



ఉత్తరకాండ

-యామిజాల పద్మనాభస్వామి

14వ సర్గ

పన్నివిష్టంగిరౌ తస్మిన్ రాక్షసేంద్రం విశమ్యతు
అత్యర్థం లం కృతోత్సాహం దురాత్మానం సమంత్రిణమ్ 4
యక్షిన శేషః సంస్థాతుం సమ్ముఖే తస్య రక్షిణః
రాజ్ఞో ప్రాణేన విజ్ఞాయ గజాయత్ర ధనేశ్వరః 5

అక్కడ దండు విడిశారు. యుద్ధోత్సాహముచే ఉన్మత్తుడై దురాత్ములలో అగ్రగణ్యుడై తనకు తగిన మంత్రులతో వచ్చి గిరిపైఉన్న రాక్షసరాజు సమాచారం విని యక్షులు వెళ్లి వానిముందు నిల్చుండలేకపోయారు. పైగా తమ ప్రభువుకి తమ్ముడని తెలిసి కిమ్మనక ధనపతి వద్దకు వెళ్లారు.

వేగత్వాపర్వ మాదయ్యః ప్రాప్తు స్తస్యాచి కీర్షితం
అనుజ్ఞాతాయయు ర్హృష్టా యుద్ధాయ ధనశేషతే 6

ప్రభూ! మీ తమ్ముడు యుద్ధసన్నద్ధుడై వచ్చి అర్భాటంగా ఉన్నాడని చెప్పారు. వెళ్లండి ఎదిరించండి అని ధనపతి చెప్పగా యక్షులు రావణునితో పోరాడడానికి వెళ్లారు.

(సశేషం)

డెయిలీ సీరియల్

(గతసంచిక తరువాయి)

60 "ఒకే విధమైన పనులు ఒకచోట కలుస్తారంటే నిజమే కాబోలు... ప్రస్తుతం మనిద్దరం ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నాం." విశ్వనాథ్ బొమ్మకు మెడగుడు దిద్దుతూనే అంటున్నాడు.

చక్రవర్తికి కాలేజీ రోజులు గుర్తుకొచ్చాయి.

డిగ్రీ క్లాసులో... చివరి సంవత్సరం చదివేటప్పుడు అతనికి ఓ రెండుజెళ్ళ అమ్మాయితో పరిచయం అయింది. డిబేటు కార్యక్రమాల్లో యిద్దరికీ పోటీ వుండేది. ఒకరు అవునని వాదిస్తే మరొకరు కాదంటూ చర్చించేవాడు ఓసారి డిబేటులో ఆమెకు రెండో బహుమతి. అతనికి కన్సోలేషన్ బహుమతి వచ్చాయి.

"నిజానికి మీకే యీ బహుమతి రావాలి. కాని పొరపాటు స్టాపుమెంటుకాబట్టే నాకిచ్చారు" అంది రెండుజెళ్ళ అమ్మాయి, శశిరేఖ.

"పరవాలేదండీ... ఏదో బహుమతి యిచ్చారు ఈ బహుమతి మీకుకాకుండా మరొకరికి వస్తే వాకు బాధగా వుండేది. కాని నేనిప్పుడు సంతోషిస్తున్నాను" అన్నాడు చక్రవర్తి.

వారిళ్ళు శివాలయం దగ్గర ఉండేవి. అక్కడే ఓ హూటల్ దుకాణం వుంది. ఇద్దరూ అక్కడే కలుసుకునేవారు ఆమెకు హూటల్ వాణ్యం అంతగా తెలియదు. చేతికొచ్చినవి తీసి తూచటమని యివ్వటం చాలాసార్లు చూసాడు.

"మీరు హూటలు యిలా వాణ్యం చేయకుండా తీసుకెడితే మీ అమ్మగారు లైక్ చేస్తున్నారా?" ఓ రోజు అడిగాడు చక్రవర్తి.

"అంటే" అర్థంకానట్లు చూసింది ఆమె.

బెండకాయలు ముచ్చిక దగ్గర టక్కున విరగాలి. వంకాయలు మెత్తగా వుండాలి. ముట్లువుంటే పనికిరాదని అర్థం. పోతే ఆకుహూటలు కూడా లేతగా వుండేవి తీసుకోవాలి"

రెండుజెళ్ళ అమ్మాయి చక్రవర్తివేపే ఆశ్చర్యంగా చూసింది, "ఈ పిల్లలో మంచి అనుభవమే సంపాదించాడు" అంటూ అభినందనగా నవ్వింది.

"కాబట్టి నేను ఏరియిస్తాను, తీసుకెళ్ళండి. ఆ లేడా మీరే గమనిస్తారు"

ఆమెకు ఓ పని తప్పినట్లనిపించింది. ఈ కలయిక వారిద్దరినీ మరింత దగ్గర చేర్చింది అయితే కాలేజీ లైబ్రరీవారి పరిచయానికి "ప్రేమ" అని పేరు పెట్టింది. అక్కడ వారి కళ్ళు వలకరించుకునేవి. పెదవులు మూగగా కదిలేవి.

ఓసారి శివాలయం దగ్గర కలిసినప్పుడు—

"మీరెప్పుడూ గుడికి రావటం నేనుచూడలేదే" అంది రెండుజెళ్ళఅమ్మాయి.

"భలేవారండి .. గుడికెళ్ళేది దేవుడిని చూసేందుకు, అంతేగాని వచ్చే పోయేవారిని చూసేందుకుకాదు. అయినా నేను రోజూ రానులెండి." అన్నాడు చక్రవర్తి.

"అంటే శుక్రవారం, శనివారం మాత్రమే వస్తారన్నమాట" నవ్వుతూ అందామె.

అతనికి అర్థంకాలేదు.

"ఆ రోజుల్లో దేవుడికి కొబ్బరికాయలు పళ్ళులు చాలా కొడతారు. పూజారిని పుచ్చిక చేసుకుంటే రెండుమూడు చివ్వలు కొట్టేయవచ్చు. ఏ పద్ధతికైనా ఉపయోగపడతాయి." అంటూ జడపాయలు అల్లుకోసాగింది.

"ఇది మీ అనుభవమేమో" చురకవేసాడు చక్రవర్తి.

"నేను రెగ్యులర్‌గా వస్తాను."

"మీరు దేవుడికోసం వస్తారు. కాని నేనెవరికోసం రావాలి?"

"మీరూ ఆ దేవుడి కోసమే రండి."

"కాని నేను ఈ దేవత కోసం వస్తాను."

అప్పుడు రెండుజెళ్ళ అమ్మాయి ముఖం వికసించటంతోపాటు, ఛాతీ కూడా వ్యాపించింది గుండెల కదలికతోపాటు, వాటిని చాటు చేస్తున్న పమిట కొంగుకూడా కదలసాగింది.

"ఏమిటి చూస్తున్నారు?" అందామె చటుక్కున.

"ఏంలేదు. ఆ పమిట ఎందుకు కదులుతోందనీ" అన్నాడు చక్రవర్తి మనింత దనువు తీసుకుంటూ.

(ఇంకావుంది)

దినఫలం

26-4-1986 శనివారం శకసం: 1908 - వైశాఖం 6

మేషం వ్యాపారాన కొంత పెంపునకు అవకాశమున్నది దాయాది వర్గంతో కాని, కుటుంబసభ్యులతో గాని భేదాభిప్రాయాలు రాకుండా చూచుకోవాలి.

వృషభం ఒకానొక వ్యక్తి సహాయంతో వ్యాపారాన అభివృద్ధి ఏర్పడటం గమనింపదగిన అంశం. ఓర్పుతో అసాధ్యమనుకొన్న వ్యవహారంకూడ సానుకూలంకాగలదు. దినాంతాన వృధాగాకాలక్షేపం.

మిథునం స్థిరాస్తియందు పెంపు కనిపిస్తుంది. ఇటీవల వ్యాపారం కొరకు తె

ఎంత కష్టపడినా రోజుకు 15 రూపాయలే

మసం పీటని పిల్వ ఉంచుకొనే తొట్టెల తయారీ వెనుక అది తయారుచేసే కార్మికుల గాథలెన్నో దాగి ఉన్నాయి. అన్నవరప్పాడు సమీపంలోని పశ్చిమ గోదావరి జంతెనదగ్గర తొట్టెలు తయారు చేసే దాసు శ్రీరామమూర్తి తన వరిశ్రమ గూర్చి చెబుతూ "రెక్కాడినాగానీ, మాకు దొక్కాడంలేదని" అన్నారు. తాము నూజివీడుకు 12మైళ్ళ దూరంలో గల విసన్నపేట గ్రామంనుంచి వచ్చామని ఆ ప్రాంతంలో మెట్టప్రాంత మూలంగా వర్షాధారపు పంటలే పండుతాయని, పొట్ట గడవక నేర్చుకున్న వృత్తిని ఆధారంగా చేసుకొని ఇక్కడ తొట్టెలు తయారు చేస్తున్నామని చెప్పారు

వీరు వేసవి 3నెలలు గోళాలు తయారు చేసి చుట్టుపక్కల గ్రామాలలో వాటిని అమ్మి జీవనం గడుపుతున్నారు

ఈ తయారీలో 4 పురుషులు, 4స్త్రీలు పిల్లలు కలసి మొత్తం 10 మంది వరకు పని చేస్తుంటారు. పిల్లలు పిళ్ళ జేరబోయడం. ఇసుక జల్లించుట వంటి పనులను చేస్తుంటారు. ఆదివారం సెలవు దినం. వారు కొద్దిరోజులు పిళ్ళలోనాని చేస్తారు, ఇవి కొద్దిరోజులు పిళ్ళలోనాని ఉంటుందని ఒక్కొక్క సారి తగ్గించి అమ్మవలసి వస్తుందని రామమూర్తి తెలిపాడు.

ఇంత కష్టించినా రోజుకు పగటున 15 రూపాయలనుంచి 20 రూపాయల వరకే తమకు లభిస్తున్నట్లు చెప్పాడు.

మన రాష్ట్ర ప్రభుత్వమువారు చేపడుతున్న వివిధ అభివృద్ధి పథకాలలో తమ పరిశ్రమకు అప్పుగా యిచ్చినట్లయితే కావలసిన ముడి సరుకు ఎక్కువగా తెచ్చుకొని, చేతినిండా పనిఉండి, ఎక్కువ ఉత్పత్తి సాధించి, తద్వారా తమ ఆదాయాన్ని కూడా అభివృద్ధి పరచుకోవచ్చునన్న, అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆ కార్మికులు.

కేవలం పెట్టుబడి అంతంత మాత్రంగా ఉండి, వ్యాపారం సరిగా సాగటంలేదని కూడా వారు తెలిపారు.

—ఎం.వి.వి.సత్యనారాయణ

గిద్దలూరు స్టేట్‌బ్యాంకు ప్రగతి

గిద్దలూరు, ఏప్రిల్ 25 : స్థానిక స్టేటుబ్యాంకువారు 1985కు డిపాజిట్లు సేకరించుట ఋణసౌకర్యం కల్గించుటలో నిర్దేశించిన లక్ష్యాలను అధికమించిందని బ్రాంచిమేనేజరు శ్రీ ఎ. వి. వేణుగోపాలరావుచెప్పారు

1985కు నిర్దేశించినది 50 లక్షలకు, 52 లక్షలు సేకరించారని, 30 లక్షల ఋణాలకు, 41 లక్షల మేరకు ఆర్థిక సహాయం ప్రజలకు అందించినట్లు ఆయన తెలిపారు.

బ్యాంకుస్థాపించిన నాటినుండి ఇప్పటి వరకు 3 కోట్ల డిపాజిట్లు సేకరించామని, కాగా 1.08 కోట్ల మేర ఋణ సౌకర్యం కల్గించామని చెప్పారు. (వి)

వేటపాలెం సమితిలో రహదారి పనులు

అమ్మనబ్రోలు, ఏప్రియల్ 25 : వేటపాలెం పంచాయతీ సమితి పరిధిలో ఈ ఏడాది అయిదు లక్షల వ్యయంతో వివిధ రహదార్లు పనులు చేపట్టినట్లు పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ జె. యి. ప్రసాదరావు తెల్పారు

నాగులుప్పలపాడు నుంచి దేవటపాలెం వరకుగల 9 కి మీ గ్రావెల్‌రోడ్డు, చిన్నగంజాము నుంచి అక్కడి ఉప్పుకొట్లవరకు 2 కి. మీ గ్రావెల్‌రోడ్డు నాగులుప్పలపాడు నుంచి అమ్మనబ్రోలువరకు ఒక కి మీ దూరం తారురోడ్డుమంజూరు అయినట్లు తెల్పారు.

చీరాల నుంచి రామపురం, వెదుళ్ళపల్లి నుంచి వాడరేవు రహదార్లు పనులు పూర్తిఅయినట్లు తెల్పారు. తిమ్మన్నపాలెం నుంచి అమ్మనబ్రోలు వరకుగల గ్రావెల్‌రోడ్డును తారురోడ్డుగా మారుస్తున్నట్లు తెలిపారు. (క)

మాచవరం బాలకృష్ణ సాంస్కృతిక సంఘం

అమ్మనబ్రోలు, ఏప్రిల్ 25 : యిటీవల నాగులుప్పలపాడు మండలంలోని మాచవరం గ్రామంలో బాలకృష్ణ కల్చరల్ అసోసియేషన్ వారు 86-87కు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు

కార్యదర్శిగా శ్రీ నిమ్మరాజు ముసలి మోహన్, ఈ సాంస్కృతిక సంఘం ఒక నివేదికను అభివృద్ధి సంఘంగా గానుంచి, గ్రామాభ్యుదయానికి పాటుపడుతూ, ప్రజాభీష్టంతో ప్రజలకు చేరువగా ప్రజాహిత కార్యక్రమాలలో పాలు పంచుకుంటుందని తెలిపారు.

అధ్యక్షులుగా శ్రీ భూపతి విజయకుమార్, కార్యదర్శిగా శ్రీ నిమ్మరాజు ముసలిమోహన్, ఉపాధ్యక్షులుగా శ్రీ కె.వి. సుబ్బయ్య, శ్రీ గోపాలాల ముసలి కృష్ణ, కోశాధికారి శ్రీ ఈమని ఆంజనేయులు కమ్యూనిటీసర్వీసుడైరెక్టరుగా శ్రీ పసుపులేటి శ్రీనివాసరావు కమిటీ సభ్యులుగా శ్రీ బి రామాంజనేయులు, శ్రీ నిమ్మరాజు వాసుదేవరావు, శ్రీ టి. గిరిధర్, వి.శివ, ఎన్నికయ్యారు. (క)

పామూరు మండలంలో మంచినీటి కొరత

పామూరు, ఏప్రిల్ 25 : పామూరు మండల పరిధిలోని అనేక గ్రామాలలో త్రాగునీటి నీటిలేక ప్రజలు అలమటిస్తున్నారని నుండలం తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ గోళ్ళ చెంచు నాయుడు తెలిపారు మండల తె. దే కార్యకర్తల సమావేశానికి శ్రీ నాయుడు అధ్యక్షత వహించారు.

పామూరు మండల కార్యాలయంలో అపరిష్కృత అర్జులేకుండా యున్నందుకు అయిన అభినందించారు కొన్ని గ్రామాలలో త్రాగునీటి అందచేసిన భూమిపట్టాలను తిరిగి అదేభూమిని వేరొకనికి ఇచ్చారని అయిన అన్నారు ప్రభుత్వం యిచ్చిన ప్రతిపరికపై మంచినీటి సమస్యను తీర్చాలని అయిన కోరాడు

ఈ సమావేశానికి కార్యదర్శి శ్రీ అప్పికాల వెంకటమద్దారావు మండలం తెలుగుయువత అధ్యక్షులు శ్రీ మాదర్ల బ్రహ్మయ్య హాజరు అయారు. (క)

దిగువమెట్ట దొంగలు

గిద్దలూరు ఏప్రిల్ 25 : గిద్దలూరు మండలంలోదిగువమెట్ట పారెస్టు కాణాపాడు రంగయ్య ఇంటిలో దొంగలు పడి 3 తులాల బంగారు గొలుసు దోచుకొని పోయినట్లు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

ఎట్టణంలోని సదరాత్ నిమ్మహోటల్ ప్రక్కనున్న దిమ్మాల రామసుబ్బయ్య, శీనావారం చిన్న వెంకట సుబ్బయ్యల యిండ్ల గేట్లు గడియలు యిసుకరాడ్‌లతో త్రుంచి లోపలికి ప్రవేశించి ముడు తులాల బంగారం, 10 తులాల వెండి, రు 650 నగదు, 30 చీరలు దోచుకున్నారు

రామసుబ్బయ్య కుటుంబం, వెంకట సుబ్బయ్య కుటుంబం తమ ఇండ్లకు తాళాలువేసి దూరప్రదేశాలకు వెళ్లారు. తెల్లవారుజామున 2.3 గంటల సమయంలో దొంగతనం జరిగినట్లు వారు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు.

దిగువమెట్టలో అనేక దొంగతనాలతో సంబంధించిన సొత్తులు అనేకమంది వున్నారని వారు తరచుగా దొంగతనాలు చేసి బంగారు చీరెలు అనేక వస్తువులు అతితక్కువ ధరలకు అమ్ముతుంటారని దిగువమెట్టలోని ఉద్యోగులు, కూలీలు వారిని కొంటూ వుంటారని ఆ నేరస్తులను పట్టుకున్నవారు లేదని దిగువమెట్ట గ్రామస్తులు చెప్పారు. (క)

చలపతి-గణపతి — కళ్ళాట



నెల్లూరు జిల్లాలో హరిజనోద్ధరణ

నెల్లూరు, ఏప్రిల్ 25 : అనాదిగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి వున్న హరిజన తరిగతులవారి సముద్ధరణకోసం, వారి జీవితాలలో నూతన కాంతులువిరజిల్లింపచేయుటకు ఆశావహమైన భవిష్యత్తు కలుగచేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసికొనుట జరుగుతోంది

నెల్లూరుజిల్లాకు సంబంధించిహరిజనుల అభ్యున్నతికి విభిన్న రీతులలో తోడ్పడుతున్నది నెల్లూరుజిల్లాలోవున్న మొత్తం 20 లక్షల జనాభాలో 20 శాతము అంగా 4 లక్షలమంది షెడ్యూలుకులాలకుచెందిన వారు వున్నారు వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తే అందులో 70 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువలోవున్నట్లు తెలుస్తోంది

అరవ ప్రణాళికా కాలములో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద దారిద్ర్యరేఖనుదిగువను వున్న కుటుంబాలలో 50 శాతము కుటుంబాల వారికి ఆర్థిక సహాయం అందచేసి వారి స్థితిగతులను మెరుగు పరచుటకు ప్రణాళికలు పథకములు రూపొందించబడి అమలు చేయబడినవి.

ఈ ప్రణాళిక కాలములో 28 000 మంది షెడ్యూలు కులాల కుటుంబాలను దారిద్ర్యం నుండి విముక్తి చేయుటకు లక్ష్యంగా నిర్ణయించబడింది.

జిల్లాలోని అయా పంచాయతి సమితులలో మండలాధికారి ద్వారా దారిద్ర్యరేఖకు దిగువనున్నవారిని గ్రామ సర్వేలలో గుర్తించి వారికి అనువైన ప్రణాళికలు నిర్ణయించి అమలు చేస్తున్నారు.

వీటిలో ముఖ్యమైంది పంపిణీ చేసిన పశువులు పూలు మేడగు పరచుటకు, సేద్యపు పరికరాలు పనుకూర్చుటకు, ఎట్టు పరిక్రమ, సామాజిక అటవీపెంపకము- పాడిపరిశ్రమ, కోళ్ళ పెంపకము- అగ్గిపెట్టెల తయారీ ఇటుకల తయారీ బట్టల అద్దకము- మొదలగు గ్రామీణ పరిశ్రమలు ఈ పథకాలలో విజయవంతంగా అమలు జరుగుటకు అధిక సహాయాన్ని అందించుటకు 1980లో నెల్లూరుజిల్లా షెడ్యూలు కులాల సేవాసంఘము ఏర్పాటు చేయబడింది.

1985-86 సంవత్సరంలో 500 మంది షెడ్యూలు కులాలవారికి మేలు చేకూర్చే వివిధపథకాలు కార్యక్రమాలు యీ సంఘంచేసినవి.

పారిశ్రామికరంగంలో 902మందికి ఎయోజనము కలిగే 42-75లక్షల రూపాయల అందజేతతో ఒక ప్రత్యేక కార్యక్రమం రూపొందించబడింది పట్టణాభివృద్ధి ప్రణాళికక్రింద 15 4లక్షలు కేటాయించుటద్వారా 255మందికి లాభం కలగింది ఇంకనరుకు 3108 మంది కుటుంబాలవారికి షెడ్యూలుకులాల సేవా సంస్థద్వారా 218.83లక్షల ఆర్థిక సహాయం అందచేయబడింది. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి సంస్థ క్రింద 1880మందికి 103.31 లక్షలు ఆర్థిక సహాయం అందచేయబడింది

1985-86 సం సామాజికవ్యవసాయ పనులనిమిత్తం షెడ్యూలుకులాల సేవా సంస్థ ద్వారా 40 లక్షల రూపాయలతో విడుదలకాగా అందులో 35 96 లక్షలు ఖర్చుచేయబడింది 11 బావులు పూర్తికాబడినవి. 2-48 లక్షల రూపాయల ఖర్చుతో 27 పాఠశాల భవనాలు నిర్మించడం జరిగింది. 1985 86 సంవత్సరంలో 480 బావుల నిర్మాణం చేపట్టబడింది.

సాంఘిక సంక్షేమశాఖ ద్వారా ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలలోభాగంగా 3015 మంది పోస్టుమెట్రిక్ విద్యార్థులు విద్యార్థినులకు 10101 ప్రీ మెట్రిక్ విద్యార్థినీ విద్యార్థులకు 76 లక్షల రూపాయలు ఉపకారవేతనములు చెల్లించబడింది. 1985 86 సం6 కొత్తవసతి గృహాలు ప్రారంభించబడినవి.

షెడ్యూలు కులాల విద్యార్థిని విద్యార్థులకు 3-4 లక్షల పాఠ్యపుస్తకాలను 1 05 లక్షల నోటుపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది

భూసంస్కరణల ద్వారా పంపిణీ చేసిన మిగులభూమిలో 27900 మంది బలహీన వర్గాలవారికి 3250 ఎకరాల మెట్టభూమిని 2722 మాగాణి భూమిని పంచడం జరిగింది దీనివలన 2510 షెడ్యూలు కులాలవారు లబ్ధిపొందారు. 1984 - 85లో 3128 గృహాలు నిర్మించబడినవి 1985-86లో 4150 గృహాలు నిర్మించుటకు ప్రణాళికసిద్ధం చేయబడింది జిల్లా కలెక్టరు శ్రీ జి కృష్ణ హుసేన్ ప్రత్యేకశ్రద్ధవేణలో వివిధ సంక్షేమ కార్యక్రమాలు త్వరితగతిన అమలు జరుపబడుతున్నవి (వి)

సాంకేతిక విద్యా బోర్డులో అవినీతి

చీరాల, ఏప్రియల్ 25 : ఆంధ్రప్రదేశ్ సాంకేతికవిద్యా బోర్డులో అవినీతి పరిపాటం ప్రబలిపోయినట్లు పైపు ఎరీకెఎక్రాలను దిద్దిడంలో అనేక అవకతవకలు ప్రతిభావంతులైన విద్యార్థులు ఎరీలల్లో బలైపోతున్నారని శ్రీ డి. వి నారాయణ ఆరోపించారు

1985 ఆగస్టులో పైపు ఎరీలు వ్రాసిన విద్యార్థులు తమకు అన్యాయం జరిగిందని భావించి తమ పత్రాలను రీవాల్యుయేషన్ చేయించుకొనడానికి పీజు చెల్లించి హైద్రాబాద్ వెళ్ళి తమ ఎత్రాలను స్వయంగామారిచి తర్వాత నిర్ఘాంతపోయారు స్పెల్లింగులు సరిగా ఉన్నప్పటికీ వాటిమీద పెట్టిన మార్కులు గా ఎరిగిపోయి మార్కులు కోసివేయడం జరిగిందని ఈ విషయాన్ని స్వయంగా వారి దృష్టికి తెచ్చినప్పటికీ వారిమీద దాన్యలేదని, పేపరుదిద్దినవారు అన్యాయంగా కొట్టివేస్తేదానికి మార్చేఅధికారం వారిమీలేదని పేపరు దిద్దినవారినే అదనాలనివేస్తే తమను పరీక్షలు వ్రాయనివ్వకుండా చేశారని వారు తెలిపారు

ఇలా ఎరీలు వ్రాసిన విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలియదు

లిబియాపై మళ్ళీ మండలిచర్చకు విజ్ఞప్తి

అర్థశాస్త్రసమితి, ఏప్రిల్ 25: శ్రీ జలిరాందగన్ నిన్న మండలిఅధ్యక్షుని లిబియా సంక్షోభంపై ఇంకా చర్చను కాని కోరాడు. నాగింపేయుటకు భద్రతా మండలి సమా... మండలి అధ్యక్షుడు ప్రస్తుత రాయబార సేళాన్ని ఏర్పాటు చేయవలసిందని అలీ ఇంజాన శ్రీ ఫ్లాచే వే కెడులేయాడు శ్రీ సోర్యాన ప్రతినిధివర్గ నాయకుడైన దారన భగవ. ప్రతినిధివర్గ సభ్యులు కర్ప విదేశాంగ వ్యవహారాల మంత్రి సమావేశం (శ్రీ భగవ్ ఈ విజ్ఞప్తిచేశారు.

శ్రీ కెమేలేరియా. శ్రీ కమ్యూనల్‌తో జాగు ఇచ్చిన చర్చలు సంతృప్తికరంగా ఉన్నాయని శ్రీ భగవ్ అన్నాడు. మండలి సమావేశం గురువారంనాడు జరుగవచ్చని ఆయన పి. టి. ఐ.తో అన్నాడు.

అలీసోర్యాను ప్రతినిధివర్గం ప్రధాన కార్యదర్శిలో 30 నిముషాలు చర్చించారు. సమితికి అలీసోర్యాను విదేశాంగ మంత్రుల రాకను ప్రధాన కార్యదర్శి హర్షం వ్యక్తం చేశారని, సమితిపట్ల అవి వారి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తుందని అన్నారని ప్రతినిధివర్గానికి చెందిన వారన్నారు.

లిబియా సంక్షోభాన్ని సడలింప జేసేందుకు తాము ఉభయపక్షాలతో సంప్రదింపులలో నున్నామని ప్రధానకార్యదర్శి ఆ ప్రతినిధి వర్గానికి చెప్పారు.

శ్రీ భగవ్ ఢిల్లీలో 13న జరిగిన అలీసోర్యాను మంత్రుల స్థాయి అత్యవసర సమావేశం వివరాలు చదివి ప్రకటన ప్రతిని శ్రీ కమ్యూనల్. శ్రీ కెమేలేరియా లకు అందజేశాడు

కొన్ని అలీన దేశాలు లిబియా సమస్యపై సమితి సర్వసభ్య అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయించే అవకాశాలను గురించి చర్చిస్తున్నాయనగాని అట్టి సమావేశం జరిగే అవకాశంలేదని అలీజ్ఞవర్గాలు అన్నాయి.

కావిరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రారంభించబడిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరానికి రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ రాజీనాయుని పూర్ణచంద్రప్రకాష్‌రావు జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం జరుపుతున్న చిత్రం. కూర్చున్నవారు ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యులు శ్రీ కావూరు సాంబశివరావు, ఒంగోలు సమితి అధ్యక్షులు చిలంకుర్తి వీరాస్వామి, మునిసిపల్ చైర్మన్ శ్రీ పేర్ని కృష్ణమూర్తి.

పాతకాపులకు రాజీవ్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక-విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

నివర్తమాన ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వంలో మంత్రివర్గపునిర్వహించి తిరిగి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్న కొందరిని మరింత సమర్థవంతంగా, మరుగా పనిచేయాల్సిందిగా కోరినట్లు తెలిసింది, లేనిపక్షంలో ఉద్వాసన తప్పదని వారికి. పరోక్షంగా హెచ్చరించడమే ఈ సూచనకు అర్థమని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రధానాధ్యక్షంలో ప్రభుత్వప్రతిష్టను పార్టీపట్ల గౌరవాన్ని పెంపొందించవలసిందిగా ప్రధాని, కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ గట్టిగా పంతల్పించడమే కాక్షట్లు ఇటీవల ఆయన పనితీరులోపల్పిన హెచ్చరికలను బట్టి అవగతమవుతున్నది.

తరచు మారుతూవికసిస్తేవారితో సాధ్యమైనంత ఎక్కువ మందిని కలవటానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. దాదాపు రెండు మూడొందలమందిని ఆయన ఉదయం కలుస్తున్నారని ప్రధాని నివాలయవర్గాలు తెలుపుతున్నాయి.

పార్టీకిచెందిన పార్లమెంటు సభ్యులతో మరింత సన్నిహితంగా మెలగడానికి కూడా ఆయన ప్రయత్నిస్తున్నారు. పార్టీ పనితీరును మెరుగుపరచడానికి వారిచ్చే సలహాలను ఆయన చాలా మనికతంగా పరిశీలించి వాటిమీద సత్వరమే తర్వాత తీసుకుంటున్నారు. అయితే ఈసర్యలవల్ల పార్టీకి చెందిన కార్యకర్తలు మనస్తాపానికి గురికాకుండా తద్వారా వీరికలకు దారితీయకుండా చూడటానికి శ్రీ రాజీవ్‌గాంధీ ఈ విషయాలపై చాలా సున్నితంగా వ్యవహరిస్తున్నారు.

పార్టీకి చెందిన ఎం. పి. లు వారి వారి నియోజక వర్గాలకు సంబంధించి చేపే ఏర్పాటులకు అత్యంత ప్రాధాన్యత విచ్చి వాటి సత్వరం పరిష్కార మయ్యేట్లు చూడాల్సిందిగా ప్రధాని సచివాలయంలోని ఉన్నతాధికారులను శ్రీ రాజీవ్ పదేపదే కోరుతున్నట్లు కూడా తెలిసింది.

ఏయే మంత్రిత్వశాఖకు చెందిన సమస్యలు తన దృష్టికి వచ్చినప్పుడు వెంటనే ఆశాఖకు చెందిన మంత్రితోనే సదరు సంప్రదింపులు జరిపి అ సమస్యలు ప్రభుత్వ పరంగా మరింత క్లిష్టతరం కాకుండా సకాలంలో వాటిని పరిష్కరించడానికి కూడా ప్రధాని ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొందరు ఉన్నతాధికారులు తెలియచేస్తున్నారు.

కీలక విషయాలమీద కూడా ప్రధాని అందుబాటులోఉన్న సీనియర్ మంత్రులను సంప్రదించి వారితో చర్చిస్తున్నారనీ ఈ అధికారులు వివరించారు.

వ్యక్తిగతంగా రాజధానీనగరం దాటి దేశంలోని ఇతర ప్రాంతాల పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా ఆయన ఈ విధానాన్ని పాటిస్తున్నారు. విమాన వ్యాయాణంలో కాలాన్ని వృథా చేయకుండా ముఖ్యమైన పైళ్ళను అక్కడికక్కడే పరిశీలించి సంతకాలు చేస్తున్నారు.

వ్యక్తిగత సమక్షంలోకి వచ్చినప్పుడు కూడా ప్రధాని ఇంతకు ముందులాగా కాకుండా ఇప్పుడు వారికి మరింత చేరవయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. కొన్ని సందర్భంలో ఆయన తన హోదాను కూడా తోసిరాజని వ్యక్తుల మధ్యకు దూసుకువెడుతున్నారు.

ముఖ్యంగా ఈ వైఖరి ఆయన గిరిజన ప్రాంతాలలో పర్యటించేటప్పుడు మరింత స్పష్టంగా కనబడుతున్నది. గిరిజనులతో వారి వారి సమస్యలను మాటిగా అడిగి తెలుసుకొని వాటిపై అక్కడికక్కడే ఆదేశాలిస్తున్నారు.

ఇటువంటి సందర్భాలలో ప్రధాని పి ఎక్కువగా పేడిస్తున్నది భాషా సమస్య. అంటా. హిందీ, ఇంగ్లీష్‌లో తమ అడగ దిలుచుకున్నది తమ వారికి చెప్పడాన్ని ఆయన విస్మయంతంగా చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్ని పార్టీ పై గలుకూడా కేవి వారికి తనభావంఅర్థం అయ్యేట్లు చెప్పడానికి ప్రయత్నిస్తున్నారంటే ఆయన తనసమ అర్థంచేసుకో వచ్చు.

ఈవిధంగా వారిపట్ల శ్రద్ధచూపడంతో వారు కూడా స్థానిక సమస్యల ఎదురు ప్రవర్తించినట్లుగానే ప్రధాని సమక్షంలో కూడా నిర్భయంగా తమ మనసులవిప్పుకో గలుగుతున్నారు.

అస్సాం మైదాన గిరిజన ప్రత్యేకరాష్ట్రం కోర్కె

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: అస్సాం మైదాన మండలంలోని గిరిజన ప్రదేశానికి కేంద్రపాలిత రాష్ట్రం ప్రతిపత్తి కల్పించాలని అస్సాం మైదాన గిరిజనుల మండలి ప్రతినిధివర్గం ఒకటి నిన్న రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది.

శ్రీ సమరబ్రహ్మ చౌదరి (ఎం. పి.) నాయకత్వంలో ఆ ప్రతినిధివర్గం రాష్ట్రపతికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ 18 లక్షలమంది మైదాన గిరిజనుల ప్రత్యేకతను పరిరక్షించేందుకు, దోపిడి నుండి వారిని కాపాడేందుకు వారికి స్వాయత్త ప్రతిపత్తి కల్పించడం తక్షణావసరం అని అన్నారు.

లక్నో, ఏప్రిల్ 25: ఏప్రిల్ 14న కుంభమేలా సందర్భంగా హరిద్వార్‌లో జరిగి త్రొక్కిసలాట సంఘటనకు దారితీసిన పరిస్థితుల విచారించడానికి అల్లాబాద్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీ కె ఎన్. గ్రాయల్‌తో ఏకసభ్య సంఘం ఏర్పడుతుంది

భూసేకరణ ప్రకటన

జి. ఓ. ఆర్.టి నెం. 144 ట్రాన్స్‌పోర్టు, రోడ్లు, భవనములు [టిఆర్ 4] డిపార్టుమెంటు తేది 24-2-1986

1923 వ సంవత్సరపు 38 వ నెంబరు అట్టు ద్వారా మరియు 1976 సంవత్సరపు (22వనెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా సవరణ చేయబడిన 1894 వ సంవత్సరపు భూసేకరణ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వనెంబరు నెక్షను 4(1) క్రింద జారీచేయబడిన ప్రకటన

కృష్ణాజిల్లా, తుమ్మూరు మండలం, వుయ్యూరు గ్రామములోని ఈ క్రింద షెడూలులో చూపబడినవనములు ప్రజోపయోగనిమిత్తములగా ఇన్ వెస్టిగేట్ మరియు ఒప్పుదిపోలాలై అవసరమగునని కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధృవీకరించిన 1923 వ సంవత్సరపు 4 (1) భూసేకరణ చట్టము ద్వారా మరియు 1976వ సంవత్సరపు (22వనెం) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా హద్దుచేయబడిన 1894 వ (నెం. 1) మరియు 1984 సంవత్సరపు నెం. 68 భూసేకరణ చట్టము 4(1) నెక్షను అనుసరించి ఇందుగ సంబంధించిన యావన్మందికి తెలియగలందులకు ప్రకటించడమైనది. మరియు కృష్ణాజిల్లా కలెక్టరుగారు, నూజివీడుదేవస్థానాధికారిగారిని వారి సిబ్బంది, వసతిసమములను 4 (1) నెక్షను క్రింద అధికారములను ఉపయోగించుకొనుటకు ఇందుమూలముగా అధికారమిచ్చియున్నారు.

